ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 27, జనవరి 2026 16 పేజీలు

సన్న వడ్లు పండించిన 39,475 రైతుల ఖాతాలో 113 కోట్ల 57 లక్షలు జమ

26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 9 లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్ లు సరఫరా

200 కోట్ల 53 లక్షల తో 2,46,855 గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా

162 కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు లింక్ కేనాల్ పనులు

విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరించి తన సందేశాన్నిచ్చిన కలెక్టర్



# జిల్లా సమగ్రాభివృద్ధికి.. ప్రణాళికాబద్ధ చర్యలు



**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం: జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పోలీసు గౌరవం వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సన్న వడ్లు పండించిన 39 వేల 475 మంది రైతుల ఖాతాలలో 113 కోట్ల 57 లక్షల బోనస్ జమ చేశామని, 19 కోట్ల రూపాయల సబ్సిడీ మంజూరు చేసి ప్రస్తుత సంవత్సరం

2వ పేజీలో...



2వ పేజీలో...

# ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగం మనది

మెరుగైన వైద్య సేవల కోసమే రాజీవ్ ఆరోగ్య శ్రీ...

పది ఫలితాల మెరుగుదలకు ప్రత్యేక తరగతులు

కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా ఆర్థిక చేయూత

ప్రగతి మైదాన్‌లో ఘనంగా గణతంత్ర వేడులకు...

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, జనవరి 26 ప్రభాతవార్త

జిల్లా కేంద్రమైన ప్రగతి మైదానంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ రోహిత్



# కదిలిన అధికార.. యంత్రాంగం

వార్త ఎఫెక్ట్

గోదావరిలో మురుగు.. నల్లాల్లో విషం.. ఇప్పటికైనా కళ్లు తెరిచారా అధికారులు?

ఎస్ఈ పర్యటన సరే.. ఇన్నాళ్లు ఏం చేశారు?

శాంపిల్స్ పేరుతో కాలయాపన.. ప్రజలు తాగేది విషజలాలేనా?

పవిత్ర ప్రసాదంపై అపవిత్ర పాలన!

మిషన్ భగీరథ మిషన్ ఫెయిల్యూర్.. భద్రాచలంలో బట్టబయలు!

నల్లాల నుంచి నీరు కాదు నెమ్మదిగా వ్యాధులు!

కలుషితమంచే నీరు సరఫరా పై ప్రజాసంఘాల ఆగ్రహం

చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు.. చివరికి స్పందించిన అధికారులు!

## ప్రజల ఆరోగ్యం ప్రయోగశాలేనా?

భద్రాచలం ప్రభాతవార్త : జాతీయ పత్రికలో ప్రచురితమైన గోదావరి జలాల పేరుతో విషజలాలు" కథనంతో ఎట్టకేలకు ఆర్‌డబ్ల్యూఎస్ యంత్రాంగం స్పందించింది. ప్రజల ఆరోగ్యంపై కథనం వెలువడిన తర్వాతే అధికారులు క్షేత్రస్థాయికి రావడం అనేక అనుమానాలకు తావిస్తోంది.



2వ పేజీలో...



2వ పేజీలో...

# సిండికేట్ కింగ్ నేనే

వైన్ షాప్ టు బెల్ట్ షాప్ మధ్యలో సిండికేట్...

అధికారంలో ఏ పార్టీ ఉంటే అటువైపే మొగ్గు...

ఎమ్మార్పీ పేరుతో ఘరానా మోసం

నీతి మాటలు చెప్తూ కోట్లు వెనకేసుకున్న వ్యాపారి

ఎక్సైజ్ అధికారులు, రాజకీయ అండదండలు పుష్కలం

జిల్లా వ్యాప్తంగా జోరుగా బెల్టు షాపుల దందా...

మామూళ్లు తీసుకుంటూ మౌనం వహిస్తున్న అధికారులు

కొత్తగూడెం క్రైమ్, జనవరి 26 ప్రభాతవార్త : నేనే రాజు నేనే మంత్రి... ఇది నా సామ్రాజ్యం నేను చెప్పినట్లే అందరు వినాలి.. నేను నిర్దేశించిన ప్రకారమే

## కదిలిన అధికార యంత్రాంగం..

**(మొదటి పేజీ తరువాయి..)**

**ఎస్ఈ పర్యటన.. నిజమైన పరిష్కారమా? ఆలస్యమైన అంగీకారమా?**

సోమవారం సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ శేఖర్‌రెడ్డి భద్రాచలం పరిసరాల్లో గోదావరిలో మురుగు నీరు కలుస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. ఇది సమస్యను గుర్తించిన చర్యగా కనిపించినా.. ఇంతకాలం ఎందుకు మౌనం అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**శాంపిల్స్ తీసాం.. రిపోర్టు వస్తుంది.. అంతేనా?**

ప్రభాతవార్త ప్రశ్నలకు స్పందించిన ఎస్ఈ.. గోదావరి జలాల శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపామని, ఫలితాలను జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని తెలిపారు. అయితే అప్పటివరకు ప్రజలు కలుషిత నీరే తాగాలా? అనే ప్రశ్నకు సమాధానం మాత్రం లేదు.

**రాజకీయ పార్టీల కన్నెర్ర.. మిషన్ భగీరథపై విమర్శల వర్షం**

వార్తాపత్రికల కథనాలకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు తీవ్రంగా స్పందించాయి. మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించాయి.

**'నిర్లక్ష్యంపై చర్యలు తప్పనిసరి' - 4వ వార్డు సభ్యుడు బండారు శరత్ బాబు**

నల్లాల ద్వారా సరఫరా అయిన నీటిలో దుర్వాసన వస్తున్న విషయం వాస్తవమేనని, ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని 4వ వార్డు మెంబర్ బండారు శరత్ బాబు తెలిపారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**'జలప్రసాదంపై విషం చిమ్మడమే' - 14వ వార్డు సభ్యుడు అశోక్**

పవిత్ర గౌతమి గోదావరి నీటిని ప్రజలు ప్రసాదంగా భావిస్తారని, అలాంటి జలాల్లో విష వ్యర్థాలు కలవడం తీవ్ర దౌర్భాగ్యమని 14వ వార్డు మెంబర్ ఇలమల అశోక్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అనారోగ్యపాలవ్వకముందే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు.

**'ప్రభుత్వ వైఫల్యమే ఇది' - సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా**

మంచినీటి స్థానంలో కలుషిత నీరు సరఫరా అవుతున్నా ప్రభుత్వం అరికట్టడంలో విఫలమైందని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథ జిల్లా నాయకులు కేచ్చల కల్పన మండిపడ్డారు. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**పరీక్షలు కాదు.. పరిష్కారాలే కావాలి!**

నీటి శాంపిల్స్ తీసుకోవడం ఒక చర్య మాత్రమే. కానీ ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో ఉన్న ఈ సమయంలో తక్షణ ప్రత్యామ్నాయ నీటి సరఫరా, మురుగు నీరు గోదావరిలో కలవకుండా శాశ్వత చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది.వార్తలొస్తే కదలడం కాదు.. ముందే అప్రమత్తత చూపాల్సిందేనని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు.

**వార్తొస్తేనే కదిలే యంత్రాంగం.. ప్రజల ఆరోగ్యం ప్రయోగశాలేనా?**

గోదావరిలో మురుగు.. నల్లాల్లో విషం.. ఇప్పటికైనా కళ్లు తెరిచారా అధికారులు?ఎస్ఈ పర్యటన సరే.. ఇన్నాళ్లు ఏం చేశారు?శాంపిల్స్ పేరుతో కాలయాపన.. ప్రజలు తాగేది విషజలాలేనా?పవిత్ర ప్రసాదంపై అపవిత్ర పాలు!మిషన్ భగీరథ మిషన్ ఫెయిల్యూర్.. భద్రాచలంలో బట్టబయలు!నల్లాల నుంచి నీరు కాదు నెమ్మదిగా వ్యాధులు!చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు.. చివరికి స్పందించిన అధికారులు!

## సిండికేట్ కింగ్ నేనే...

**(మొదటి పేజీ తరువాయి..)**

వ్యాపారం చేసుకోవాలి... ప్రభుత్వాలు ఎన్ని విధాలుగా ఆంక్షలు విధించిన నేను చెప్పినట్లే జరుగుతుంది... ఎవరైనా నా దారిలోకి రాకపోతే వారిని ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తా...అంటూ కొత్తగూడెం కేంద్రంగా సిండికేట్ కింగ్ నేనే అని ఓ వ్యాపారి మద్యం వ్యాపారాన్ని శాసిస్తున్నాడు. అసలు ఆయన ఏ పార్టీలో ఉంటాడో ఆయనకే క్లారిటీ లేదు... అధికారంలో ఏ పార్టీ ఉంటే దాని పంచన చేరి ఆ పార్టీ నాయకుడిగా చెలామని అవుతాడు... ప్రస్తుతం ఉన్న పార్టీ అధికారం కోల్పోతే దీన్ని వదిలేసి ఎవరు అధికారంలో ఉంటే వారి పంచన చేరడం అలవాటుగా మారింది... సిద్ధంతాలు వల్లిస్తూ కోట్ల రూపాయలు వెనకేసుకున్నాడు... అసలు ఈ వ్యాపారం లేకపోతే బ్రతకలేను అన్న చిందంగా తయారయ్యాడు ఈ సిండికేట్ కింగ్.ప్రస్తుతం వైన్ షాప్ టు బెల్ట్ షాప్ వరకు ఎక్కడ ఏ అమ్మకాలు జరిగినా అక్కడ ఈతగాడి హస్తం కచ్చితంగా ఉంటుంది. ఎమ్మార్పీ ధరలకే విక్రయం జరుగుతున్నాయని చూపిస్తూ అదనంగానే వసూలు చేస్తూ ఘరానా మోసానికి తెగబడుతున్నాడు.

**సిండికేట్ కింగ్ నేనే...**

కొత్తగూడెంలో సిండికేట్ కింగ్ నేనే అని ఓ వ్యక్తి గత కొంత కాలంగా కల్తీ మాఫియాకు నాయకత్వం వహిస్తున్నాడు. గతంలో పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుంచి కొంత మంది వ్యాపారులు వైన్ షాపుల నిర్వహిస్తే వారు తన సిండికేట్ లో కలవాలని వారిని అనేక ఇబ్బందుల గురి చేసిన విషయం అందరికీ తెలిసిందే...!అయితే ఏడాది ఏడాది తన వ్యాపారాన్ని పెంచుకుంటూ అందరూ తాను చెప్పినట్లే వినాలని హుకుం జారీ చేస్తున్నాడు.. ఏ ధరలకు మద్యం అమ్మకాలు చేయాలో బెల్ట్ షాపులకు ఏపీ బ్రాండ్ల మద్యం పంపించాలో... కూడా ఇతనికి అనుసరణలోనే జరుగుతోందనేది అందరికీ తెలిసిన రహస్యమే. అయితే ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరి, తానేదో ఆ పార్టీకి న్యాయం చేస్తున్నానని చూపిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నాడు. తన సిండికేట్ సామ్రాజ్యానికి ఏ హాని కలగకుండా ఉండేందుకు అధికార పార్టీ, అధికారం, అండదండలతో మరింతగా పెంచుకుంటూ పోతున్నాడు. పోలీసులు, అధికారులు, రాజకీయ అండ దండలు ఎక్కువగా ఉండటంతో కలిసి మాఫియా చేసిన గాని ఎవరు నోరు మెదపడం లేదు. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించినా కానీ, అన్నిటినీ తనకు అనుకూలంగా మార్చుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. సదరు వ్యాపారి ఆరాచకాలతో చాలామంది నిర్వాహకులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుస్తోంది.

**కల్తీ మద్యానికి అండగా...**

సిండికేట్ పేరుతో వ్యాపారం కొనసాగిస్తున్న సదరు మహానుభావుడు కల్తీ మద్యానికి కూడా తెరలేపినట్లు తెలుస్తోంది. సిండికేట్ ద్వారా బెల్ట్ షాపులకు పంపించే మద్యంలో చాలా వరకు కల్తీయ జరుగుతుందని వైన్ షాపులో ఎంఆర్పి కంటే అధికంగా రూ.20 లు పెంచి అమ్మితే బెల్ట్ షాపుల్లో రూ. 40 లకు పెంచి మద్యం అమ్మకాలు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. కల్తీ మాఫియా జోరుగా సాగుతున్న అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదంటూ పలువురు మండిపడుతున్నారు. . తాను ఈ వ్యాపారం లేక పోతే బ్రతకలేను అన్నట్లుగా సదరు సిండికేట్ కింగ్ తన చీకటి సామ్రాజ్యాన్ని ఏడాదికి ఏడాది పెంచుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇదేమిటి అని...? ఎవరైనా అడిగితే ఈసారి డిపాజిట్ పెంచారు., అందుకే ధరలు కూడా పెంచి విక్రయాలు చేస్తున్నామని సాకుగా చూపిస్తున్నట్లు మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు.

**మౌనం వహిస్తున్న అధికారులు...**

సంబంధిత శాఖ అధికారులు కల్తీ మద్యం జరగకుండా ఎంఆర్పి ధరలకు మద్య విక్రయాలు జరిగేలా తనిఖీలు చేసి, ఒకవేళ ఏదైనా లోటుపాట్లు ఉంటే యాక్షన్ తీసుకోవాలి. అయితే సదరధికారులు బెల్ట్ షాపులు, వైన్ షాపుల నుండి ప్రతినిత్యం తమకు రావాల్సిన మామూలు తీసుకోవడంతో మౌనం వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎవరిని అక్రమాలు చేసిన, ఏ విధంగా రేట్లు పెంచి అమ్ముకున్న తమకు ఒరిగేదేమీ లేదని తమకు రావలసిన మామూలు తమకు వస్తున్నాయి కదా..., అని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఒకవేళ ఈ అధికారి అయిన దాడులు నిర్వహిస్తే వెంటనే సదరు సిండికేట్ కింగ్ నుంచి ఫోన్ కాల్ వస్తుందని వెంటనే సదర అధికారులు అక్కడ నుంచి వెళ్ళిపోటం ఇది పరిపాటిగా మారుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని కల్తీ మద్యం అమ్మకాలు జరగకుండా చూడాలని ఎమ్మార్పీ ధరలకే మద్యం జరిగిన చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు ప్రజలు కోరుకుంటున్నారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మద్యం షాపులు బంద్ పాటించాలి... అయితే వైన్ షాపులన్నీ ప్రధాన షట్టర్లు మూసివేసి వెనుకవైపు అనధికారికంగా మద్యం విక్రయాలు జరిపినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. వైన్ షాపులు బంద్ కావడంతో బెల్ట్ షాపుల్లో జోరుగా అమ్మకాలు జరిగినట్లు తెలుస్తోంది. అయితే సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

నూతనంగా మరో 8 వేల 636 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ క్రింద సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 55 వేల 494 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 2,16,543 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పొందుతున్నారని, మహాలక్ష్మీ పథకం క్రింద జిల్లాలోని 2 లక్షల 43 వేల మంది లబ్దిదారులకు 9 లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 500 రూపాయలకే అందజేశామని, ఆర్టిసి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా 255 కోట్ల 97 లక్షల రూపాయలను ఆదా చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిరుపేదలకు 16 వేల 523 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, ఇప్పటి వరకు లబ్ధిదారుల ఖాతాలలో 400 కోట్ల 72 లక్షల నిధులు జమ చేశాం. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 200 యూనిట్లకు లోబడి విద్యుత్తును వినియోగిస్తున్న 2,46,855 మంది కుటుంబాలకు 200 కోట్ల 53 లక్షల సబ్సిడీ భరించి జీరో బిల్ జారీ చేశామని అన్నారు.

సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్ కాలువ ద్వారా పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న ఎన్.ఎస్.పి. ఎడమ కాలువ, వైరా, లంకాసాగర్ ప్రాజెక్ట్, చిన్న నీటి వనరులలో సాగునీరు అందించే ప్యాకేజీ 15 పనులు పూర్తి కాగా ప్యాకేజీ 14, 16 పనులు పురోగతిలో ఉన్నాయని, సత్తుపల్లికి సాగునీరు అందించే సత్తుపల్లి ట్రంక్ పనులు (ప్యాకేజీ 9 !! 10), కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. రఘునాథపాలెం మండలంలో 66 కోట్ల 33 లక్షలతో నిర్మించిన మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభించామని, చింతకాని మండలంలో 2500 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం సెకండ్ ఫేజ్ లిఫ్ట్ పనులు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టినట్లు తెలిపారు.వృథాగా పోతున్న 50 నుంచి 60 టీఎంసీల మున్నేరు జలాలను వినియోగించుకుంటూ లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, ప్రతి సంవత్సరం 120 కోట్ల విద్యుత్ భారం తగ్గించుకునేందుకు 4500 క్యూసెక్కుల సామర్థంతో కూడిన మున్నేరు పాలేరు లింక్ కేనాల్ ను 162 కోట్ల 54 లక్షలతో చేపట్టామని అన్నారు.

ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంచేందుకు జిల్లాలో ప్రత్యేకంగా ఎప్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని, ఫొనెటిక్స్ ద్వారా పదాలను గుర్తించడం, వ్యాక్యాలను సొంతంగా చదవడం లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి కొనసాగుతోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్. విధానం ద్వారా విద్యార్థుల సరాసరి హాజరు 85 శాతం, ఉపాధ్యాయుల హాజరు 87 శాతంతో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ప్రభుత్వం నూతన భవన నిర్మాణం కోసం కూసుమంచి జూనియర్ కళాశాలకు 5 కోట్ల 50 లక్షలు, సిరిపురం జూనియర్ కళాశాలకు 5 కోట్లు, అదనపు తరగతి గదుల నిర్మాణానికి మధిర జూనియర్ కళాశాలకు 4 కోట్లు, ముదిగొండ జూనియర్ కళాశాలకు కోటి 76 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఎర్రుపాలెం మండలం రాజులపాలెం గ్రామం, కల్లూరు మండలంలోని చిన్న కోరుకొండి గ్రామంలో మహిళా సంఘాల ద్వారా 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తి ప్రణాళికలు చేపట్టామని, జిల్లాలోని బోనకల్ మండలంలోని 22 గ్రామాలలో పూర్తి స్థాయిలో సోలార్ ద్వారా విద్యుత్ సరఫరా చర్యలు చేపట్టామన్నారు. ప్రభుత్వ ఐటిఐ ఖమ్మంలో 31 కోట్లతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి) నిర్మించామని జిల్లాకు మరొక నాలుగు ఏటీసీ సెంటర్లు మధిర, తిరుమలాయపాలెం, ఏన్కూర్, సత్తుపల్లిలలో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఖమ్మం వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో 4 కోట్ల అంచనా వ్యయంతో కొత్త సైక్లింగ్ ట్రాక్ లు, బ్యాటరీ వాహనాలు, పార్క్ సదుపాయాలు, ఓపెన్ జిమ్ విస్తరణ, సోలార్ పార్కింగ్ పనులు చేపట్టామని అన్నారు. అమృత్ పథకం క్రింద 229 కోట్లతో ఖమ్మం నగరంలో చేపట్టిన మంచి నీటి సరఫరా పనులు తది దశలో ఉన్నాయని తెలిపారు.

టి.యూ.ఎఫ్.ఐ.డి.సి. క్రింద మధిర మున్సిపాల్టీలో 128 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులు, ఎస్.డి.ఎఫ్. క్రింద 140 కోట్లతో మధిరలో వరద ముంపునకు శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్, అమృత్ పథకం క్రింద 17 కోట్ల 9 లక్షలతో మధిర పట్టణంలో నూతన వాటర్ ట్యాంకర్ల పనులు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టామని, జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజ్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యని, 29 కోట్లతో ఖమ్మం ఖిలా రోప్ వే, పాలేరు లేక్ పార్క్, నేలకొండపల్లి బౌద్ధ స్తూపాల అభివృద్ధి, మధిర పెద్ద చెరువు, మామునూరు పేట చెరువు వద్ద పర్యాటక వసతుల కల్పనకు పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులను జిల్లా కలెక్టర్ కలిసి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు, జెడ్పీ సి ఈ ఓ దీక్షా రైనా, ఫ్రీడం ఫైటర్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగం మనది

**(మొదటి పేజీ తరువాయి..)**

రాజు తో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసులు విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....!!77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. స్వాతంత్రం అనంతరం మనల్ని మనమే పాలించేందుకు ఒక దృఢమైన రాజ్యాంగం అవసరమని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి, బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారు. ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం, గౌరవం కల్పించే విధంగా రూపొందిన ఈ రాజ్యాంగం భారత ప్రజాస్వామ్యానికి పునాది అయింది. రాజ్యాంగ రచనలో పాల్గొన్న మహనీయులందరికీ ఈ సందర్భంగా పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.!!ప్రజాసేవకులుగా మన ఉద్యోగ జీవితం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా సాగాలని, మన సేవా కాలం ప్రజల అభ్యున్నతికే అంకితమవాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. రైతు రుణ మాఫీ, రైతు బీమా, వ్యవసాయ యాంత్రీకరణ, రైతు వేదికల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతుల ఆదాయం పెంపుదలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు, గిరిజన, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ వసతిగృహాలు, స్కాలర్షిప్‌లు, ఉపకార వేతనాలు, పోషకాహార పథకాల ద్వారా సమగ్ర విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది. పరిశ్రమల రంగంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పిస్తూ, యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఉపాధి హామీ, పచ్చదనం, పారిశుద్ధం, స్వయం ఉపాధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమం ద్వారా !!ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోంది. వడ్డీ లేని రుణాలు, బ్యాంక్ లింకేజ్, మహిళా వ్యాపారాలకు రుణ సహాయంతో మహిళలు స్వావలంబన దిశగా ముందుకు సాగుతున్నారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా ఆర్థిక చేయూత అందించడంతో పాటు, చెరువులు, జలాశయాల్లో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేస్తూ మత్స్య సంపద అభివృద్ధికి!! చర్యలు తీసుకోవడం జరుగుతోంది. మారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న ఈ జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గౌరవ ప్రజాప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, మరోసారి అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అనంతరం స్వతంత్ర సమరయోధులను సన్మానించారు.

## దమ్మపేట పిఎం శ్రీ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

దమ్మపేట రూరల్ జనవరి 26 (ప్రభాతవార్త) :

దమ్మపేట పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలోని అంబేద్కర్, మహాత్మా గాంధీ, జయశంకర్, సరస్వతి



విగ్రహాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలకించారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ 1947 లోనే స్వతంత్రం వచ్చినప్పటికీ 1950లోనే భారతదేశం సంపూర్ణ గణతంత్ర దేశంగా మారిందన్నారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజన్నారు. ఈ రోజున భారతదేశంలో స్వయం పాలిత ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిందని బ్రిటిష్ కాలం నాటి చట్టాల నుండి స్వేచ్ఛ లభించింది అన్నారు. 1950 జనవరి 26 నుండి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి ప్రజాస్వామ్య ప్రభుత్వానికి పునాది పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, దారా మల్లికార్జునరావు, చిన్న శెట్టి చిట్టిబాబు, యుగంధర్, ప్రెస్ క్లబ్ చైర్మన్లు అక్కం సత్యనారాయణ, సీకే నాగర్జున, తోట మల్లేశ్వరరావు గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలలో అంకంపాలెం విజేత బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట రూరల్ జనవరి 26 (ప్రభాతవార్త) :

మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీలలో సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో అంకంపాలెం క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది. క్రికెట్ పోటీలలో గెలుపు పొందిన జట్టులకు అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి అంకంపాలెం జట్టు గెలుచుకోగా రెండో బహుమతి తిరుమల కొండ జట్టు గెలుచుకుంది. విజేతగా నిలిచిన అంకంపాలెం జట్టుకు రూ :50,116/ లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అందజేశారు. రెండో బహుమతి గెలుచుకున్న తిరుమల కుంట జట్టుకు రూ: 30,116/లు మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు అందజేశారు. మూడో బహుమతి గెలుచుకున్న గొల్లగూడెం జట్టుకు రూ :20,116/మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు అందజేశారు. నాలుగో బహుమతి గెలుచుకున్న గండుగులపల్లి జట్టుకు అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి రూ :10,116/అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీను, దమ్మపేట తహసిల్దార్ రామ్ నరేష్, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, సర్పంచ్ వంక జానకిరామ్, ఆర్లపంట సర్పంచ్ మడకం కుమారి, మార్కల గండి సర్పంచ్ కొమరం సుశీల, తిరుమల కుంట సర్పంచ్ రాజేష్, గండుగులపల్లి సర్పంచ్ మెచ్చు ఈదప్ప, పట్వారి గూడెం ఉప సర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరరావు, ఆర్లపంట ఉపసర్పంచ్ కట్టం సునంద ప్రసాద్, సోడేమ్ గంగరాజు, కాకా అనూష , కాకా రమేష్, పైడి సాయికుమార్,ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జింకల బంజర పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

కామేపల్లి, జనవరి 26 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం జింకల బంజర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థు లకు గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు. అహ్మదీ యా ముస్లిం జమాత్ లేడీస్ వింగ్ ఆధ్వ ర్యంలో పాఠశాలలో సేవా కార్యక్రమం నిర్వ



హించారు. ప్యాడ్ లు, పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ వింగ్ జిల్లా జనరల్ సెక్రటరీ ఆసియా పర్వీన్, తాహిరా బేగం, రసూల్ బీ, షకీలా బీ, సుల్తాన్ బీ, షేక్ జమీల, షేక్ లాలమ్మ, షేక్ బీజాన్ బీ, అహ్మదియ్య ముస్లిం సంఘం మత గురువు షేక్ ముస్తఫా సాహెబ్ తో పాటు జమాత్కు చెందిన ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రిపబ్లిక్ డే మనకు రాజ్యాంగ విలువలు, సమానత్వం, సేవాభావాన్ని గుర్తు చేస్తుం దని అన్నారు. "అందరిని ప్రేమించు – ఎవ్వరినీ ద్వేషించకు " అనే అహ్మదీయా ముస్లిం జమాత్ సందేశాన్ని ఆచరణలో పెట్టేందుకే ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు,గ్రామ సర్పంచ్ అరెం అచ్చమ్మ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి రామ్ లాల్,గ్రామ ప్రజలు వారిని అభినం దించారు.

## మహానుభావుల విగ్రహాలు దేశభక్తిని పెంపొందిస్తాయి

దమ్మపేట, జనవరి 26 (ప్రభాతవార్త)

మహానుభావుల విగ్రహాలు విద్యార్థుల్లో నైతిక విలువలు దేశభక్తిని



పెంపొందిస్తాయి అని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మొద్దులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె పాల్గొని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, పి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ విద్యే సమాజ అభివృద్ధికి మూలాధారమన్నారు. సరస్వతీ దేవి జ్ఞానానికి ప్రతీక, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమ సమానత్వానికి చిహ్నం, మహాత్మా గాంధీ సత్యం అహింసలకు మార్గదర్శులని ఈ మహానుభావుల విగ్రహాలు విద్యార్థుల్లో మంచి విలువలు నైతికత దేశభక్తిని పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు పెరగాలంటే ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయితీ కార్యదర్శిగా గుగులోత్నెహ్రూ

కారేపల్లి: జనవరి 26 (ప్రభాత వార్త):

77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాలను సోమవారం అందుకున్నారు. ఈ క్రమంలో సింగరేణి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న గుగులోత్ నెహ్రూ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన నెహ్రూకు ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపివో రవీంద్రప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు అభినందించారు






## ఎర్రబోడులో విద్యుత్ వైర్లు చోరీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

కారేపల్లి జనవరి 26 (ప్రభాతవార్త)

సింగరేణి మండలం ఎర్రబోడులో ఆదివారం రాత్రి విద్యుత్ వైర్లు చోరీకి గురి అయ్యాయి. రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రబోడులో కొందరు రైతులు తమ పంట పొలాలకు గాను నీటి కొరకు త్రీఫేస్ విద్యుత్ కోసం డిడిలు కట్టి, విద్యుత్తును ఏర్పాటు చేసుకున్నారు. ఆ కరెంట్ తీగలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకుపోయారు. వాసం రామస్వామి చేను వద్ద స్తంభం నుండి, దొడ్డ వెంకన్న వరి పొలంలోని స్తంభం వరకు మొత్తం ఆరు స్తంభాలకు సంబంధించిన వైర్లను దొంగిలించుకపోయారని, ప్రస్తుతం ఈ కరెంటుకు ఆరు కనెక్షన్లు ఉన్నాయని రైతులు తెలిపారు. మిర్చి, మొక్కజొన్న ,వరి పంటలు వేసి ఉన్నందున, నీరు లేక తాము పంట నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ చోరీ విషయమై కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతులలో ఒకరైన కడియాల రాజు తెలిపారు. దీనికి సంబంధించి త్తులు కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ చోరీ విషయమై విచారించి, తమకు తగు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## మైనర్ బాలికపై వేధింపులు:

### యువకుడిపై పోక్సో కేసు నమోదు

ముదిగొండ (ప్రభాతవార్త)

ముదిగొండ మండల పరిధిలోని ఓ గ్రామంలో మైనర్ బాలికను వెంబడించి, ఆమె ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయంలో చేయి పట్టుకొని వేధింపులకు గురిచేసిన యువకుడిపై ముదిగొండ పోలీస్ స్టేషన్లో సోమవారం పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. సీఐ మురళి ఆదేశాల మేరకు పోలీసులు ఈ కేసును నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాలికకు రక్షణ కల్పిస్తూ, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. మైనర్లపై జరుగుతున్న ఇలాంటి నేరాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా.. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

### రాజ్యాంగమే పాలనకు దిక్సూచి..

### తహశీల్దార్ నారపోగు అరుణ

కొణిజర్ల జనవరి 26 (ప్రభాత వార్త):

మహనీయులు త్యాగాలతో సాధించుకున్న స్వతంత్ర భారతదేశంలో 1950 జనవరి 26న గణతంత్ర రాజ్యంగా ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపుదిద్ది అమోదించు కున్నది. నాటి నుండి నేటి వరకు జనవరి 26వ రోజున యావత్ దేశం గణతంత్ర దినోత్సవ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీ.దీన్ని పురస్క రించుకొని సోమవారంనాడు కొణిజర్ల మండలంలో గ్రామ గ్రామాన అన్ని ప్రభుత్వం, ప్రవైట్ కార్యాలయాలు, విద్యా సంస్థల ల్లో మువ్వన్నెల జాతీయ పతకాన్ని ఎగురవేసి 77 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి మహనీయుల సేవలను కొనియాడారు. ఇందులో భాగంగా స్థానిక కొణిజర్ల మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నారపోగు అరుణ జాతీయ పతకాన్ని ఎగురవేసి వందనం సమర్పించి,



మహనీయుల చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి ప్రత్యేక పాలనా చట్టం కావాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో రచించిన రాజ్యాంగమే శాసన చట్టం ద్వారా ప్రభుత్వాలు ఏర్పాటు, తద్వారా ప్రజా పాలనకు బలమైన దిక్సూచి పునాదులని, అందులో ఉన్న భారతీయులందరూ విద్వేష బావ తారతమ్యాలు మాని, ఉన్నతమైన స్వేచ్ఛ, సమానత్వం, సార్వభౌమ లక్ష్యాలతో ముందుకు పయనించాలని సూచించి, స్వాతంత్ర పోరాట యోధుల సేవలను కొనియాడారు. కార్యక్రమాల్లో ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్న ఉద్యోగులు







**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 26:**

మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ఆటో యూనియన్ నాయకులు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కూడా గణతంత్ర వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో జాతీయ జెండాలను ఎగురవేసి, మువ్వన్నెల జెండాకు వందనం చేయడంతో పాటు జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, ఎంపీడీవో అజయ్, సూపరింటెండెంట్ తాళ్లూరి రవి, ఎంపీఓ తులసీరామ్, ట్రాన్స్కో సబ్ ఇంజనీర్ ప్రవీణ్, ప్రభుత్వ వైద్యాధికారి వెంకటేశ్వర్లు, పశు వైద్యాధికారులు డాక్టర్ బానోతు బద్దులాల్, సాయిరాం సందీప్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి, ఐకెపి ఎపిఎం రామకృష్ణ, ఈజీఎస్ ఏపీవో రామారావు, కస్తూర్బా విద్యాలయం ప్రత్యేక అధికారి పద్మజ, సాధన కళాశాల కరస్పాండెంట్ ఏపూరి నరసింహారావు పలు శాఖల అధికారులు, ఉద్యోగులు వేడుకల్లో పాల్గొన్నారు. వీరితోపాటు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు కొర్సా రమేష్, బోడ దుర్గా భీమారావు, లకావత్ రెడ్డి, ధర్మసోత్ పద్మ, భూక్యా చంద్రబాబు, సంఘం లక్షి మ్రకుమారి, ఉప సర్పంచ్ వాళ్ళ ప్రవీణ్ కుమార్, బానోతు బుల్లి, బానోతు మంగులాల్, ఉప సర్పంచ్ కొర్ర రవీందర్, గంగావత్ నవీన్, బాదావత్ రాంబాబు, ఉప సర్పంచ్ తోట రామారావు, బానోతు ప్రసాద్ పలువురు సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్నారు. పలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, వేల్పుల నరసింహారావు, పొన్నెకంటి సతీష్ కుమార్, రామిశెట్టి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి, ధారావత్ రాంబాబు, రోకటి రమేష్, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు చంద్ర నరేంద్ర కుమార్, షేక్ నాగుల్ మీరా, చాంద్ పాషా పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల సందర్భంగా మండలంలోని పలు శాఖలు చెందిన ఉద్యోగులు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. రాజారావుపేట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రహీం, 108 ఎమర్జెన్సీ విభాగం పైలట్ ఉరిమెళ్ళ శ్రీనివాసరావు, పడమట నర్సాపురం పోస్ట్ మెట్రిక్ బాలికల కళాశాల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బి తార, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పార్వతి, పీహెచ్సీ స్టాఫ్ నర్స్ సునీతకుమారి పలువురు ఉద్యోగులు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా అటవీశాఖ అధికారుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వినోబానగర్ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కంప్యూటర్ను వితరణ చేశారు. అదేవిధంగా పడమట నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వేడుకల సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, రామాలయం కమిటీ చైర్మన్ లేళ్ల అప్పిరెడ్డి ప్రైజ్ మనీ ప్రకటించారు. పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభను కనబరిచి మంచి మార్కులు పొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతి రూ 5116లు, ద్వితీయ బహుమతి రూ 3116లు, తృతీయ బహుమతి రూ 2116లు ఆయన ప్రకటించారు. పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులందరికీ కొదుమూరి రాఘవయ్య, శకుంతల జ్ఞాపకార్థం కుమారుడు కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ జనరల్ సెక్రటరీ కొదుమూరు కోటేశ్వరరావు స్టీల్ వాటర్ బాటిల్స్ ను అందజేశారు.

# ములకలపల్లి ప్రెస్ క్లబ్లో మిన్నంటిన గణతంత్ర వేడుకలు

**ములకలపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :**



ప్రజాస్వామ్య విలువలను పరిరక్షి స్తూ, ప్రజల పక్షాన నిలబడటమే జర్నలిస్టుల ప్రధాన బాధ్యత అని సీనియర్ రిపోర్టర్ పువ్వాళ శ్రీనివాస్ అన్నారు. ములకలపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాళ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను బాధ్యతాయుతంగా వినియోగించుకుంటూ సమాజ హితం కోసం పాత్రికేయులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోతుగంటి క్రాంతి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాత్రికేయులు ముదిగొండ శ్రీనివాస్, బండారి శివ, శేషగిరి, ఈశ్వర్, సాగర్, రాము, రాంబాబు, సుభాష్, తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - గ్రామ గ్రామాన రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**చంద్రుగొండ ప్రభాతవార్త :** చంద్రుగొండ మండల వ్యాప్తంగా సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, పోలీస్ స్టేషన్ లో ఏఎస్సై పాపయ్య, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ సలోమని, ఐకేపీ లో ఏపీవో, వ్యవసాయాధికారి జి వినయ్, పశువైద్యశాలలో డాక్టర్ సంతోష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ తనూజా, జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉప్పల్ రెడ్డి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ కవిత, ఎస్టి బాలికల ఆశ్రమ పాఠశాలలో వార్డెన్ సునీతా, కాంగ్రెస్ పార్టీ దిమ్మె వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షులు దారం గోవిందరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ దిమ్మె వద్ద మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, టిడిపి పార్టీ దిమ్మె వద్ద మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు, జూలూరుపాడు ఆటో అడ్డ వద్ద అధ్యక్షుడు సిరికొండ రమేష్, కొత్తగూడెం ఆటో అడ్డా వద్ద అధ్యక్షుడు ఎస్ కే యాకూబ్, వియ్యం బంజర్ ఆటో అడ్డా వద్ద అధ్యక్షుడు కోండ్రు వెంకటేశ్వర్లు, డిసిసి బ్యాంకు వద్ద బ్యాంకు మేనేజర్ ప్రసన్న, అలాగే 14 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# కల్లూరు మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ ఉత్సవాలు

**కల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త:** కల్లూరు మండలంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని, సబ్ కలెక్టర్ కార్యాలయంలో, ఎంఆర్ఓ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్లో, గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, అజయ్ యాదవ్, ఎమ్మార్వో పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్, కల్లూరు ఎస్సై జి హరిత, మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పోట్రూ శ్రీనివాసరావు, పాలకమండలి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ సెక్రెటరీ సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మండల పరిధి చంద్రుపట్ల గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ క్నాటనేని విజయలక్షి మ్ర, పాలకమండలి, ఆధ్వర్యంలో గ్రామ సెక్రెటరీ, జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఉత్తమ మున్సిపాలిటీ మేనేజర్గా నాగేశ్వరరావుకు ఖమ్మం కలెక్టర్ ప్రశస్తి

**కల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త:**



7వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం పేరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా కల్లూరు మున్సిపల్ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు ఉత్తమ మేనేజర్గా ప్రశస్తి పొందారు. ప్రశాంసాపత్రం ప్రదానం సందర్భంగా మాట్లాడిన కలెక్టర్ అనుదీప్ మున్సిపల్ పరిపాలనలో ఉన్నత ప్రదర్శన ప్రజల సంక్షేమానికి కీలకమని, అందరూ ఇలాంటి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నా సేవలను గుర్తించి ప్రశస్తి అందించడం సంతోషకరమని నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# దేవాలయ తృతీయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సండ్ర

**పెనుబల్లి, జనవరి 26, ప్రభాతవార్త:**



పెనుబల్లి మండలం లంకాసాగర్ గ్రామంలో సోమవారం జరిగిన శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ తృతీయ వార్షికోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కనగాల వెంకటరావు, చెక్కిలాల మోహన్ రావు, గ్రామ సర్పంచ్ మందడపు లీలావతి, మందడపు అశోక్ కుమార్,, మోరంపూడి మధు , కోట ప్రభాకర్, చింతనిప్పు సత్యం, తాళ్లూరి శేఖర్ , దొడ్డపనేని రవి , మొగలిపువ్వు వెంకటేశ్వరరావు, కొప్పుల గోవిందరావు, నరకుళ్ళ రాధాకృష్ణ, కొల్లి గోపాలరావు, కొంగల రాంబాబు, తన్నీరు కృష్ణ, మరకాల చంటి, మరకాల వెంకీ, మరకాల రాంబాబు, భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పోలీస్ కమిషనర్ చేత ప్రశంస పత్రం - హెచ్సీ

**ముదిగొండ ప్రభాతవార్త :** ముదిగొండ పోలీస్ స్టేషన్లో రైటర్గా



విధులు నిర్వర్తిస్తూ అత్యుత్తమ సేవలు అందించినందుకు హెడ్ కానిస్టేబుల్ భాస్కర్రావుకు ఖమ్మం పోలీస్ కమిషనర్ చేత ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్రావును ముదిగొండ సీఐ మురళి, ఎస్ఐలు కృష్ణప్రసాద్, అశోక్తో పాటు పోలీస్ సిబ్బంది అభినందించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధతతో సేవలు అందిస్తూ స్టేషన్ పనితీరును మెరుగుపర్చినందుకు ఆయనకు ఈ గుర్తింపు దక్కిందని అధికారులు తెలిపారు.

# ముదిగొండ తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ముదిగొండ ప్రభాతవార్త:** ముదిగొండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిగొండ తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ దేశ గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు.

# మన బొగ్గు ధర తగ్గాలి, నాణ్యత ప్రమాణాలు పెంచాలి

- ఇవి రెండే ఇప్పుడు మన ముందు ఉన్న అత్యంత కీలకమైన సవాళ్లు
- బొగ్గు ఉత్పత్తి ధర తగ్గించుకోవలసిన అవసరం ఉంది
- అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ముందుకు సాగుతున్నాం...
- బొగ్గు మార్కెట్‌లో పోటీ పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి
- రాజ్యాంగం ప్రకారం భారతీయులందరికీ సమాన హక్కులు...
- సింగరేణి ఆధ్వర్యం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...
- వేడుకల్లో పాల్గొన్న సింగరేణి సిఎండి కృష్ణ భాస్కర్...



**కొత్తగూడెం, జనవరి 26 ప్రభాతవార్త:**

మన బొగ్గును మార్కెట్ లో అమ్ముకోవాలి అంటే మన బొగ్గు ధర తగ్గాలి, నాణ్యత ప్రమాణాలు పెంచాలని, ఇవి రెండే ఇప్పుడు మన ముందు ఉన్న అత్యంత కీలకమైన సవాళ్లు ఈ సవాళ్లను అధిగమించడానికి ప్రతి అధికారి, ఉద్యోగి కార్మికుడు, సూపర్వైజర్ ప్రతీ ఒక్కరూ కృషి చేసినప్పుడు మాత్రమే మన కంపెనీకి భవిష్యత్తు ఉంటుందని సింగరేణి సిఎండి కృష్ణ భాస్కర్ సూచించారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ డి. కృష్ణ భాస్కర్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఎస్ పిసి సిబ్బంది స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, జాతీయ పతాకాన్ని సీఎండీ ఆవిష్కరణ చేశారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు డైరక్టర్ (పి పి) కే.వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్స్, సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, కొత్తగూడెం పట్టణం లోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ బృందాలు గౌరవ కవాతు వందనం(మార్చ్ ఫాస్ట్) చేశారు. ఈ సందర్భంగా సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్ మాట్లాడుతూ... సింగరేణి ఉద్యోగులకు, కార్మికులకు, అధికారులకు, సూపర్వైజర్ సిబ్బందికి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక ప్రజలకు, పాత్రికేయులకు రిపబ్లిక్ డే సందర్భంగా అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఎంతోమంది దేశ భక్తుల త్యాగాల ఫలితంగా మనం స్వాతంత్రాన్ని సంపాదించుకున్నాం. స్వాతంత్రం తరువాత మన దేశాన్ని ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలి అనే విషయంపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం అని దీని ప్రకారం భారతీయులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించబడ్డాయి. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా స్వాతంత్యాలతో దేశంలో జీవించే అవకాశం దక్కింది. అనేక కులాలు, మతాలు, భాషలు ఉన్న మన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంతో ముందుకు నడవడానికి మన రాజ్యాంగమే ప్రధాన కారణము, మార్గదర్శి కూడా అని, రాజ్యాంగం చూపిన బాటలో మన దేశం ఇప్పటివరకు సంపూర్ణ ప్రజాస్వామ్యాన్ని పాటిస్తూ ప్రగతి పథంలో ముందుకుపోతోంది. మనతో పాటు స్వాతంత్రం సాధించిన అనేక దేశాల్లో తిరుగుబాట్లు, సైనిక పాలనలు నడుస్తుండగా మన దేశం మాత్రం పూర్తి ప్రజా స్వామ్యంతో ముందుకు పోతోంది. ఇది మన యొక్క రాజ్యాంగం గొప్పతనం అని చెప్పక తప్పుదు. రాజ్యాంగాన్ని అమలు జరుపుకున్న ఈ దినం ఎంతో సుదినం ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం, దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి త్యాగాలు చేసిన మహనీయులకు మన అందరి తరపున జేజేలు పలుకుదాం అని తెలిపారు. రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, మన దేశ ప్రగతికి తమ వంతుగా కృషి చేయాలని కోరుతున్నాను. దేశంలో అనేక ప్రభుత్వ సంస్థలు ఉన్నాయి వీటిలో కొన్ని సంస్థలు మాత్రమే అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఇప్పటికీ కొనసాగుతూ ముందుకు పోతున్నాయి. వీటిలో మన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కూడా ఒకటి. 1990 దశకంలో తీవ్ర నష్టాలతో రెండు సార్లు బి.ఐ.ఎఫ్.ఆర్ వరకు నివేదించబడినప్పటికీ కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాలు సమిష్టిగా పని చేసి దీనిని రక్షి ంచుకున్నారు. ఇప్పటి వరకు మనం దేశంలోనే ఒక అగ్రగామి సంస్థగా వెలుగుతూ వచ్చాము. అయితే నేడు మనం ప్రభుత్వ సంస్థలతోపాటు ప్రైవేటు సంస్థలతో కూడా బొగ్గు మార్కెట్ లో పోటీ పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా నాణ్యతా ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మారిన ప్రభుత్వ విధానాల ప్రకారం మనం కూడా పోటీ మార్కెట్లో నిలబడటం కోసం అత్యుత్తమ పనితీరు, నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇప్పటి వరకు బొగ్గు రంగంలో ప్రభుత్వ సంస్థలదే ఆధిపత్యంగా ఉన్నది కానీ ఇకపై ఆ పరిస్థితి ఉండపోవటం లేదు. దేశంలో ఉన్న విద్యుత్ సంస్థల వారు తమకు నచ్చిన చోట నాణ్యమైన బొగ్గును కొనుగోలు చేసే వెసులుబాబు ఇప్పుడు కల్పించబడింది. గతంలో మాదిరిగా మన దగ్గర కొనాలి అనే నిబంధన కానీ, అనుబందం గానీ ఇకపై కొనసాగుతుందన్న భరోసా లేదు. మనం నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అమ్మినప్పుడు మాత్రమే ఈ పోటీ మార్కెట్లో నిలబడుతాం. కాని మన సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి ఖర్చు ఇతరులతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంది దీనిని తగ్గించుకోవడం కోసం మనం ప్రయత్నిస్తున్నప్పటికీ అది పూర్తిగా సఫలం కావడం లేదు. బొగ్గు ఉత్పత్తి ధర ఖచ్చితంగా తగ్గించుకోవలసిన పరిస్థితులు మన ముంగిట్లోకి వచ్చాయి. ఉత్పత్తి ఖర్చు తగ్గిస్తేనే మనం తక్కువ ధరకు బొగ్గు అమ్మ గలుగుతాం. అప్పుడు మాత్రమే వినియోగదారుడు మన దగ్గర బొగ్గు కొంటారన్న విషయాన్ని ప్రతి ఒక్కడూ గుర్తించాలి. బొగ్గు ధర ఒక్కటి కాదు నాణ్యత ప్రమాణాలు కూడా పాటించాలి. నాణ్యత తక్కువ ఉన్న బొగ్గును మన వినియోదారులు తీసుకోవడం లేదు. ఎటువంటి మొహమాటం లేకుండా నాణ్యత లేని బొగ్గు మాకు వద్దు అని చెప్తున్నాడు ఇది అందరూ ఆలోచించాల్సిన విషయం. బొగ్గు అమ్ముకుంటేనే మనం మన కంపెనీని నడపగలం, మన ఉద్యోగులకు జీతాలు చెల్లించగలం. మరి మన బొగ్గును మార్కెట్ లో అమ్ముకోవాలి అంటే మన బొగ్గు ధర తగ్గాలి, నాణ్యత ప్రమాణాలు పెంచాలి. ఇవి రెండే ఇప్పుడు మన ముందు ఉన్న అత్యంత కీలకమైన సవాళ్లు ఈ సవాళ్లను అధిగమించడానికి ప్రతి అధికారి, ఉద్యోగి కార్మికుడు, సూపర్వైజర్ ప్రతీ ఒక్కరూ కృషి చేసినప్పుడు మాత్రమే మన కంపెనీకి భవిష్యత్తు ఉంటుంది. ఆ దిశగా ప్రతీ ఒక్కడూ పని చేయాలని, వినియోగదారుల విశ్వాసం పొంది ముందుకు పోవాలని కోడుతూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముగించారు. అనంతరం ఉత్తమ అధికారులకు, ఉత్తమ సింగరేణీయులకు సన్మానం చేసారు. డాక్టర్ ఆర్.కృష్ణ మూర్తి, డివై.సిఎంఒ(స్పెషలిస్ట్), మెయిన్ ఆస్పత్రి, కొత్తగూడెం వారికి డాక్టర్ బి.ఎన్.కేశవ రావు మెమోరియల్ అవార్డును అందించారు. సింగరేణి సంస్థ వ్యాప్తముగా నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ 5.0 లో ఉత్తమ ఏరియా గా ఎంపిక అయిన కార్పొరేట్ ఏరియా కు, స్వచ్ఛతా హి సేవ2025 కార్యక్రమంలో ఉత్తమ ఏరియాగా ఎంపిక అయిన మణుగూరు ఏరియా, ఉత్తమ మొదటి ఏరియాగా ఎంపిక అయిన కార్పొరేట్ ఏరియా లకు ట్రోఫీలను అందించారు. అనంతరం కొత్తగూడెం లోని వివిధ కళాశాల మరియు పాఠశాలల విద్యార్థులు సంస్కృతిక ప్రదర్శనలు చేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిదిగా సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్, విశిష్ఠ అతిధులుగా డైరక్టర్ (పా) గౌతమ్ పోట్రు, డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్ ( పి ఎం) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఈ ఎం) ఎం.తిరుమల రావు, ఏఐటియూసి జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ఐఎన్టియూసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్షి ్మ పతి గౌడ్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్ పిసి సిబ్బంధి, సేవ సెక్రటరీలు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.






## మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి....

**- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, జనవరి 26 ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి భారతీయుడు గౌరవిస్తూ, మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచలోని పలు ప్రాంతాల్లో కొత్వాల పతాకావిష్కరణలు జరిపారు. పట్టణ పరిధిలోని పాత పాల్వంచ, నవభారత్, గాంధీనగర్, పాలకొయ్యతండా, ఐఎన్టీయూసి హమాలీ యూనియన్ ప్రాంతాల్లో పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... భారత రాజ్యాంగం వచ్చిన రోజున వేడుకలు జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణతోనే ప్రజాస్వామ్యానికి భద్రత

- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, జనవరి 26 ప్రభాతవార్త:**

రాజ్యంగా పరిరక్షణతోనే ప్రజాస్వామ్యానికి భద్రత ఉంటుందని, ప్రస్తుత పరిస్థితిలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షి ంచుకునే బాధ్యత ప్రతీ భారతీయ పౌరిడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ, ప్రజాసంఘాలు, పంచాయతీ పాలకవర్గా, ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గవ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు గ్రామ పంచాయతీ కార్యాలయాలు, కార్మికుల అడ్డాలు, బస్తీ సెంటర్లు, పార్టీ కార్యాలయాల్లో పర్యటించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే దేశంలోని అణగారిన వర్గాలకు హక్కులు లభిస్తున్నాయని, ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. దేశ సమగ్రతకు, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజల నుంచి పట్టణాల్లోని కార్మికుల వరకు అందరి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, భూక్య దస్రు, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు, నాయకులు వంగ వెంకట్, నేరెళ్ల రమేష్, గెడ్డాడు నగేష్, యూసుఫ్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, రత్నకుమారి, షాహీన్, విజయలక్ష్మి ్మ, కైసర్, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ గ్రంధ పాలకులుగా మణి, మధుబాబులు..

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 26 ప్రభాతవార్త:**

జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో ఉత్తమ గ్రంధ పాలకులుగా జి మణి మృదుల, మధు బాబు అవార్డును, ప్రశంసా పత్రమును కలెక్టర్ చేతులమీదుగా అందుకున్నారు.



వీరికి గ్రంథాలయ ఛైర్మన్ పసుపులేటి వీరబాబు, కార్యదర్శి కే కరుణ కుమారి, గ్రంథాలయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

**- పతాకావిష్కరణలు చేసిన అధికారులు**









**మధిర ప్రభాతవార్త:** 77వ గణతంత్ర వేడుకలను మధిర నియోజకవర్గ కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు ప్రైవేటు విద్యా సంస్థలు వ్యాపార వర్తక వాణిజ్య కూడళ్ళు అసంఘటిత రంగాల కార్యాలయాల ఆవరణలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పిటిసి సూరంశెట్టి నాగభూషణం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలైన తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అరిగెల సంపత్ కుమార్, మండల పరిషత్ లో ఎంపీడీవో వెంకటేశ్వర్లు పోలీస్ సర్కిల్ కార్యాలయాల్లో పట్టణ సీఐ దోమల రమేష్ రూరల్ సీఐడీ మధు, కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల, ప్రభుత్వ సామాజిక వైద్య శాలలో వైద్యాధికారి కనుక పూడి అనిల్ కుమార్, రైల్వే జి ఆర్ పి కార్యాలయంలో ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి భరత్ విద్యా సంస్థల్లో చైర్మన్ కరస్పాండెంట్ శీలం విద్యాలత వెంకటరెడ్డి శ్రీనిధి విద్యాసంస్థల్లో అధినేత అనిల్ కుమార్ నెహ్రూ అంజన్ బాబు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ రమణ గుప్తా, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజ్, టిడిపి కార్యాలయంలో రాష్ట్ర బాధ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, బిజెపి కార్యాలయంలో జిల్లా కార్యదర్శి రాంశెట్టి నాగేశ్వరరావు జాతీయ పతాకాలని ఆవిష్కరించారు. దేశానికి స్వాతంత్రం లభించిన తర్వాత సర్వసత్తాక గణతంత్ర రాజ్యాంగ రాజ్యాంగాన్ని నిర్మించుకొని దేశ భవిష్యత్తుకు మార్గ నిర్దేశం గా రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న తీరును ఈ సందర్భంగా అధికారులు వివరించారు. ఆయా కార్యక్రమంలో కార్యాలయాల అధికారులు సిబ్బంది ఉద్యోగులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆడబిడ్డ కాన్పుకు అంతా ఫ్రీనే

**- వందనలో ఆడబిడ్డ పుడితే ఉచిత వైద్య సేవలు**

**- సేవలను ప్రారంభించిన జడ్జి దీప్తి వేముల**

మధిర జనవరి 26 ప్రభాతవార్త :



ఆడబిడ్డను ప్రసవించిన గర్భిణీకి అన్ని వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు వందన హాస్పిటల్ ఎండి కనకపుడి స్వరూప అనిల్ కుమార్ తెలిపారు. గణతంత్ర దినోత్స్నవ రోజున సోమవారం పట్టణంలోని వందనం హాస్పిటల్స్ లో ఉచిత ప్రసవ సేవలను మధిర జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను కన్నడం పై తల్లిదండ్రులు విముఖత చూపుతున్న పరిస్థితులను అధిగమించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యశాఖ ఆరోగ్యశాఖ ద్వారా చేపడుతున్న ప్రోత్సాహక తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, సమాజంలో పురుషులతోపాటు మహిళలకు కూడా సమాన హక్కులు ఉన్నాయని గుర్తించాల్సిన అవసరం ఉన్నది అన్నారు. దేశానికి మహిళలు పురుషుల సమిష్టి మానవ వనరుల అవసరం ఉన్నదని అన్నారు. ఆడపిల్ల కు జన్మనిస్తే తల్లి పిల్లలకు ఉచిత వైద్య సేవలతో పాటు కాన్పు ఖర్చులు లేకుండా సేవలందించేందుకు వందన హాస్పిటల్ యాజమాన్యం తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఆడపిల్ల వద్దు అనుకోకుండా మగవారికి దీటు ఆడపిల్లలను చదవించి వృద్ధిలోకి తీసుకురావాలని అమె అన్నారు. హాస్పిటల్లో ఆడ శిశువుకు జన్మనిచ్చిన చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన సుధా దంపతులకు కాన్పు ఫీజు మాఫీ పత్రాన్ని ఈ సందర్భంగా జడ్జి అందజేశారు. వందన హాస్పిటల్ మేనేజింగ్ డైరక్టర్ స్వరూప అనిల్‌కుమార్ మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ మరో అమ్మకు జన్మనిస్తే మా వంతుగా ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజిషియన్ డా. కనకపూడి అనిల్ కుమార్, గైనకాలజిస్ట్ ఛార్మిళ, ఆర్థోపెడిక్ సర్జన్ సోమశేఖర్, జనరల్ సర్జన్ సంపత్ కుమార్, క్రిటికల్‌కేర్, అనస్తిషియాలజిస్ట్ ఆశోక్ కుమార్ లు పాల్గొన్నారు.

# కట్టా గాంధీకి నివాళులర్పించిన నామ, లింగాల, పోతినేని

**- కుటుంబానికి పరామర్శ సంతాపం**

మధిర జనవరి 26 ప్రభాతవార్త:



కమ్యూనిస్టు నేతగా ప్రజా సమస్యల కోసం పోరాటం తెలిపిన కట్టా గాంధీ సేవలు స్ఫూర్తిదాయకమని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం దివంగత కట్ట గాంధీ దశదినకర్మ ఆయన స్వగ్రామం పోచారంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నామ నాగేశ్వరరావు తో పాటు బిఆర్ఎస్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై కట్ట గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు సిద్ధాంతానికి అంకితభావంతో తుది వరకు పనిచేసిన నాయకుడు గాంధీ అన్నారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో 4దశాబ్దాల కాలంగా పేద బడుగు బలహీన వర్గాలు అసంఘటిత కార్మిక రంగాలు పట్టణంలోని వెనుకబాటు గురైన ప్రాంతాల అభివృద్ధికి ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో ప్రభుత్వాల నిరక్ష్యాన్ని విమర్శిస్తూ ఆయన నిర్వహించిన పోరాట బాట కమ్యూనిస్టు (మార్క్సిస్ట్) ఉద్యమ చరిత్రలో నిలిచిపోతాయన్నారు. కట్ట గాంధీ సతీమణి కుమారులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# స్వచ్ఛత సేవకు ఉద్దండుకు దక్కిన "ఉత్తమం" పురస్కారం

**- గణతంత్ర వేడుకల్లో పలువురికి ఉత్తమ అవార్డులు**



**మధిర జనవరి 26 ప్రభాతవార్త:** మధిర మున్సిపాలిటీలో శానిటేషన్ సూపర్వైజర్ గా పనిచేస్తున్న ఉద్దండు కు ఉత్తమ సేవ పురస్కార్ర దక్కింది. 20 ఏళ్లకు పైగా శానిటేషన్ విభాగంలో సేవలు అందిస్తూ పర్యావరణ స్వచ్ఛత చర్యల్లో తన వంతు కృషి చేస్తున్న ఉద్దండు కు ఉత్తమ సేవ పురస్కారం లభించడం పట్ల సహచర సిబ్బంది అధికారులు మిత్రులు అభినందించారు. దేశ 77వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో జిల్లా స్థాయిలో వివిధ విభాగాల్లో విధినిర్వహణ పట్ల బాధ్యతయుతమైన సేవలు అందించిన వారికి జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ప్రశంస పత్రాలు అందజేశారు. అలాగే ఉత్తమ ఏ డి ఏ గా విజయ్ చంద్ర, ఉత్తమ సి ఆర్ పి గా సిరిపురం స్కూల్ క్లస్టర్ కు చెందిన కనక పూడి బాబురావు, సైన్స్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న షేక్ ఫర్జానా, మైనార్టీ గురుకుల కళాశాల పిడి కొనకాలసైదులు, టెక్నికల్ అసిస్టెంట్ ఆవుల సంతోష్ కుమార్, ఉత్తమ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా బి రాజేందర్ తదితరులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఉత్తమ పురస్కారాలను అందుకున్న వారికి వారి సహచర ఉద్యోగులు అధికారులు అభినందనలు తెలిపారు.

# నేడు మధిరలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం

**- రూ.140 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమి పూజలు**

**- దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేయనున్న డిప్యూటీ సీఎం**



**మధిర జనవరి 26 ప్రభాతవార్త:** మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంగళవారం మధిర పట్టణంలో పర్యటించనున్నారు. మధిర పట్టణంలో వరద ముంపు ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి రూ 140 కోట్ల మున్సిపాలిటీ అభివృద్ధి నిధులతో చేపట్టనున్న పనులకు ఆయన భూమి పూజ చేస్తారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేయనున్నారు. క్యాంపు కార్యాలయంలో మధిర నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై వివిధ శాఖల అధికారులతో సమీక్షి ంచనున్నారు. అనంతరం మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి స్థానిక నాయకత్వంతో మిత్రపక్ష నాయకులతో సమావేశం నిర్వహించి పొత్తుల అంశంతో పాటు వార్డుల వారీగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపై పార్టీ ముఖ్య నాయకులతో ఆయన సమావేశం కానున్నట్లు సమాచారం. కార్యక్రమాల అనంతరం తిరిగి హైదరాబాద్ బయలుదేరు వెళ్తారని క్యాంపు కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

# మండలంలో ఘనంగా 77వ గణతంత్ర ఉత్సవాలు...

**బోనకల్, ప్రభాతవార్త:** మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా సోమవారం నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ రమాదేవి. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో రమాదేవి. స్థానిక ప్రభుత్వ కళాశాల వద్ద ప్రిన్సిపల్ శ్రీ నళిని. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై వదిలి వెంకన్న మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో వద్ద. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో. మండలంలోని 22 గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద. జాతీయ జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు తదితరులు పాల్గొన్నారు.



# బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**బోనకల్, ప్రభాతవార్త :** స్థానిక బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా , పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ కొండ మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలను కల్పించిందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. అనంతరం , కస్తూర్బా పాఠశాల లో , రైతు వేదికలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు , వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, యువకులు, మహిళలు, విద్యార్థులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడారం భక్తులకు అందుబాటులో ఆర్టీసీ సేవలు

- ఆర్టీసీతో సురక్షిత ప్రయాణం.. సుఖమయ దర్శనం
- ఆర్టీసీ ప్రత్యేక బస్సులను వినియోగించుకోవాలి
- ఘనంగా మేడారం ప్రత్యేక బస్సుల ప్రారంభోత్సవం
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం, జనవరి 26 ప్రభాతవార్త:

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తుల కోసం కొత్తగూడెం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. స్థానిక బస్టాండులో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన బస్సులకు పచ్చజెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతర సమయంలో భక్తులకు ఎటువంటి రవాణా ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ యాజమాన్యం ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం ఎంతో సురక్షితమని, భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని బస్సులు నడపాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా కార్మికులు, పేద ప్రజలు అధిక సంఖ్యలో ఈ జాతరకు తరలివెళ్తారని, వారి సౌకర్యార్థం బస్టాండ్‌లో తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. జాతర ముగిసే వరకు నిరంతరం బస్సు సర్వీసులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, మెకానిక్ ఫోర్ మెన్ వాకా వెంకటేశ్వర్లు, వై నాగేశ్వర్ రావు, కె మోహన్ రావు, విజయలక్ష్మి, ఎంప్లాయిస్ యూనియన్, సిపిఐ నాయకులు కందుల భాస్కర్, గెడ్డాడు నగేష్, యూసుఫ్, ధర్మరాజు, అన్నెం లక్ష్మీనారాయణ, మిర్యాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- పాల్గొన్న ఏరియా జీఎం షాలేం రాజు



రుద్రంపూర్, జనవరి 26 ప్రభాతవార్త:

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయములో జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమములో జీఎం ప్రసంగించినారు. అనంతరము కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జే. గట్టయ్య, ఐఎన్‌టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జాయింట్ సెక్రెటరీ ఏ. ఉప్పేందర్ బాబు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొత్తగూడెం ఏరియా ప్రధాన వేడుకలు ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం, రుద్రంపూర్ లో ఉదయం 9.30 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగినది. అనంతరం ఎస్ పిసి, ప్రైవేట్ సెక్యూరిటి గార్డ్స్ వివిధ పాట శాలల విద్యార్థుల కవాతునుముఖ్య అతిది జీఎం ఎం. షాలేం రాజు స్వీకరించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా లో వివిధ గనుల్లో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కాబడిన 5 మంది 1) కాంపల్లి వాసు, వైండింగ్ ఇంజన్ ఆపరేటర్, పద్మావతిఖని, 2) వళ్ళాల సాంబ మూర్తి , కోల్ కట్టర్, పద్మావతిఖని, 3) ఎం. రామ కృష్ణ ప్రసాద్, ఈపి ఫిట్టర్ కమ్ మెకానిక్, వికె కోల్ మైన్స్, 4) చిల్లపల్లి. రామకృష్ణ, సర్వేయర్, వికె కోల్ మైన్స్ 5) కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కన్వేయర్ ఆపరేటర్, ఆర్.సి.హెచ్.పి ఎంపిక చేయడం జరిగింది. ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. తదుపరి పాటశాలల విద్యార్థి విద్యార్థులతో దేశ భక్తికి సంభధించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అలాగే చిన్నారులు వివిధ స్వాతంత్ర సమరయోధుల వేషధారణలను ధరించి ఆహ్వానితులను అలరించినారు. చివరిగా పాటశాలల ప్రధానోపాధ్యాలు మరియు ఈ వేడుకల నిర్వహణలో బాగస్థులైన సంబంధిత డిపార్ట్మెంట్ వారిని మెమొంటో లను బహుకరించినారు. చివరగా గోవర్ధన హరీష్, డివై పర్సనల్ మేనేజర్ వందన సమర్పణతో ఈ కార్యక్రమము ముగిసినది. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధుర వాణి, కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జే. గట్టయ్య, ఐఎన్‌టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎంవి. నరసింహారావు, ఎస్.ఓ. టు జి.ఎం. జివి కోటి రెడ్డి, ఏరియా ఇంజినీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏ.జి.ఎం. (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఎజిఎం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా రక్షణ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, డిజిఎం(ఈఎం) లు జె. క్రిస్టోఫర్, ఐ.వి.ఎస్.బి లక్ష్మణమూర్తి, పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో మరియు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, కాంట్రాక్ట్ కార్మికులు, వయూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా అందరు నడుచుకోవాలి..

- ఎస్పీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైమ్, జనవరి 26 ప్రభాతవార్త:

77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు మరియు సిబ్బందికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేసారు. మన వంతు భాద్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని,పోలీసు అధికారులు సిబ్బంది తమ విధులను భాద్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్,జిల్లా కార్యాలయ అధికారులు, సిబ్బంది, ఆర్ఐలు, సీఐలు, ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# త్రివేణి స్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




లక్ష్మీదేవిపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:

మండలంలోని త్రివేణి స్కూల్‌లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రసిద్ధ యూరాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన భారత గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ, భారత రాజ్యాంగం ఎలా రూపొందించబడిందో విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. రాజ్యాంగం ప్రతి భారతీయ పౌరుడికి కల్పించిన హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించే ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా త్రివేణి స్కూల్ డైరెక్టర్ జి. జగదీశ్ మాట్లాడుతూ... విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, భారతదేశ అభివృద్ధికి వారు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. క్రమశిక్షణ, కఠిన శ్రమ, దేశభక్తి వంటి విలువలతో ముందుకు సాగాలని విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్ సీఆర్ఓ మురళీ కృష్ణ, ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ సింగ్, మూర్తి, నేతాజీ, వైస్ ప్రిన్సిపల్ సౌజన్య పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి.




## చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కొత్తగూడెం డిఎస్పీగా ఆదినారాయణ బాధ్యతల స్వీకరణ

కొత్తగూడెం క్రైమ్, జనవరి 26 ప్రభాతవార్త :



బాధ్యతలు చేపడుతున్న ఆదినారాయణ



కొత్తగూడెం నూతన ఎస్ డి పి ఓ గా ఎల్, ఆదినారాయణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరణ: ఇక్కడ డిఎస్పీగా పనిచేస్తున్న డిఎస్పి అబ్దుల్ రెహమాన్ దగ్గర నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతకు అందరూ సహకరించాలని కోరారు.

# ఐడిఓసిలో గణతంత్ర వేడుకలు

కొత్తగూడెం, జనవరి 26 ప్రభాతవార్త:



77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఐడిఓసి లో, కలెక్టర్ క్యాంపు కార్యాలయం ప్రాంగణంలో సోమవారం వేడుకలు జరిగాయి. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించిగణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. అనంతరం అధికారులతో కలిసి గౌరవ వందనం చేశారు.

# డిపిఆర్ఓ సిబ్బందికి ప్రశంస

కొత్తగూడెం టౌన్, జనవరి 26 ప్రభాతవార్త:

ఐడిఓసి కార్యాలయంలో పౌర సమాచార సంబంధాల శాఖ డి పి ఆర్ ఓ ఆఫీస్లో విధులు నిర్వహిస్తున్న టైపిస్ట్ పి రాజేష్, కార్యాలయ సబర్డినెట్ డి రాము లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. విధి నిర్వహణలో వారు అందిస్తున్న సేవలకు గాను ఈ గౌరవం దక్కింది.



# అమృత్ సరోవర్ వద్ద గణతంత్ర వేడుకలు



అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 26: మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలోని అమృత్ సరోవర్ దగ్గర గణతంత్ర వేడుకలు సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు జాతీయ పతాకాన్ని ఎగరేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న మల్టీపర్పస్ ఉద్యోగులకు గ్రామపంచాయతీ తరఫున నూతన వస్త్రాలు సర్పంచ్ మర్రి సంధ్య చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లమల్ల శివకుమార్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు రామిడి నిశభారెడ్డి, పసుల స్వరూప, తోట చైతన్య, రామగిరి శశిరేఖ, గాదె మల్లికార్జున్, కొల్లు మంగమ్మ, కొమరం రాము, మూతి రమణి, గ్రామ పెద్దలు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, తోట వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ పర్శిక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వాస్తు బ్రహ్మ పదిరావూరికి మహా నంది అవార్డు

**- అవార్డ్సుకే వన్నె తెస్తున్న శ్రీనివాసచారి**

**- వాస్తు శాస్త్రాన్ని ఎల్లలు దాటించిన సిద్ధాంతి**



అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 26: వాస్తు రంగంలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ పురస్కారాలు అందుకొని ఎందరో మన్ననలు పొందుతున్న మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన వాస్తు సిద్ధాంతి పదిరావూరి శ్రీనివాసచారి మరో జాతీయ పురస్కారం అందుకున్నారు. తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్, కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో హన్మకొండ లో జరిగిన స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు జాతీయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో వాస్తు సిద్ధాంతి పదిరావూరి శ్రీనివాసచారి కి జాతీయస్థాయి మహా నంది పురస్కారం అందజేశారు. గతం లో అమెరికన్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ తో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, పురస్కారాలు శ్రీనివాసచారి పొందారు. వాస్తు శాస్త్రం రంగారంలో ఆయన చేస్తున్న సేవలకు గాను గతంలో డాక్టరేట్, గోల్డ్ మెడల్ , వాస్తు బ్రహ్మ, లాంటి ఎన్నో అత్యుత్తమైన అవార్డ్స్ అందుకున్న శ్రీనివాస చారి ని పలువురు అభినందించారు. మండలంలో మరియు ఆయన సొంత ఊరిలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు వారికి అవార్డులు రావటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మణుగూరులో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు







మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 26 : మణుగూరు మండలంలో రిపబ్లిక్ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, బ్యాంకులు అసోసియేషన్లు, యూనియన్ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, నిర్వాహకులు, పార్టీల నేతలు, విద్యాసంస్థల యాజమాన్యాలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్ లో పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మణుగూరు కోర్టులో జడ్జి కె. సూరి రెడ్డి. ఎఫ్ డీ వో కార్యాలయంలో ఎఫ్డివో సయ్యద్ మక్సుద్ మొయిద్దీన్. బీటి పిఎస్ నందు చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న, మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలో జిఎం దుర్గం రామచందర్, మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, మణుగూరు పోలీస్ స్టేషన్ లో సిఐ పాటి నాగబాబు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అద్దంకి నరేష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఆర్టీసీ డిపో నందు మేనేజర్ శ్యాంసుందర్, ఆయా పార్టీ కార్యాలయాలను పార్టీల నేతలు, మణుగూరు ఏరియా యూనియన్లు, అసోసియేషన్ల కార్యాలయాల్లో ఆయా యూనియన్ల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు మిఠాయిలు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా పంచాయతీల సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, కళాశాలల నందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# ప్రతి పౌరుడు దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

**- అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం**

**- మణుగూరు రిపబ్లిక్ డే వేడుకల్లో పినపాక ఎమ్మెల్యే పాయం**






మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 26: భారత రాజ్యాంగం మనకు అందించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు అవగాహన చేసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం గణతంత్ర దినోత్సవంలో భాగంగా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరమ్మ భవన్ వద్ద, మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్ లో జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ ప్రజాస్వామ్య బలోపేతానికి అందరూ కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని, నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు , కలబోయిన మాధవరావు, మడకం కృష్ణ, కారం పూజిత , జిగిడి ప్రసాద్ , గాండ్ల సురేష్, కోటం మనోజ్, కుమార్, రహీం పాషా, సామా శ్రీనివాస్ రెడ్డి, కూరపాటి సౌజన్య . కోలపిన్ని మానస, కృష్ణవేణి, శ్వేతన్, మాదాడి రాజేష్, కూచిపూడి బాబు, గుండ గాని నాగేశ్వరావు, పాతూరి వెంకన్న, దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, దొబ్బల వెంకటప్పయ్య, సురేందర్ రెడ్డి, కాటబోయిన నాగేశ్వరరావు, నీరుడు రాంబాబు, తరుణ్ రెడ్డి పోలమూరి రాజు, తాటి బిక్షం, కురం రవి, బానోత్ లక్ష్మణ్, జీవి పాల్గొన్నారు.




# కబడ్డీ పోటీల నిర్వహణకు దక్కిన ప్రశంస



పినపాక, ప్రభాతవార్త, జనవరి 26: మండల పరిధిలోని ఇ బయ్యారం గ్రామంలో ఇటీవల జరిగిన 69వ జాతీయస్థాయి కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించినందుకు పి డి వీరన్న గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా సోమవారం పి డి. వీరన్న అందుకున్నారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చినందుకు గాను కలెక్టర్ అధికారులకు అభినందనలు తెలిపారు.

# ఉత్తమ పశు వైద్యులుగా రుబీనా ఫర్వీన్



అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అశ్వాపురం ప్రైమరీ వెటర్నరీ సెంటర్ నందు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ గా విధులు నిర్వర్తిస్తున్న షేక్ రుబీనా ఫర్వీన్ ప్రశంసా పత్రం అందుకున్నారు.

# సగర్వంగా....సవినయంగా....

**- ఎగసిన త్రివర్ణ పతాకం**

**- మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**



అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 26: అశ్వాపురం మండలంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు గర్వంగా త్రివర్ణ పతాకాన్ని ఎగరేశారు. జాతీయ నాయకులైన జాతిపిత మహాత్మా గాంధీ, ప్రపంచంలోనే అతిపెద్దదైన భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా, సవినయంగా నివాళులర్పించారు. గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడికి గర్వకారణమని, రాజ్యాంగ విలువలు కాపాడుతూ దేశాభివృద్ధికి కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. 77వ గణతంత్ర వేడుకల్లో మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఆకారపు మణిధర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, మండల పోలీస్ స్టేషన్ నందు సిఐ గూడా అశోక్ రెడ్డి, ఐకెపి కార్యాలయంలో ఏపీవో జ్యోతి, బీసీ హాస్టల్, ఆశ్రమ పాఠశాలల నందు వార్డెన్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నందు సీఈవోలు ఎం వెంకటేశ్వర్లు, కే వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆటో యూనియన్ అడ్డాల వద్ద యూనియన్ నాయకులు మండల వ్యాప్తంగా ఉన్న 24 గ్రామ పంచాయతీలలో గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు త్రివర్ణ పతాకాన్ని ఎగరేశారు. ఈ కార్యక్రమాలలో, సంబంధిత శాఖల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచులు వార్డు సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# అందరికి ఆదర్శం రాజ్ కుమార్

- సర్కార్ బడికి సహకారం
- మైక్ సెట్ వితరణగా అందజేత
- పలువురికి మార్గదర్శిగా జరుపుల రాజ్ కుమార్
- అభినందనలు తెలుపుతున్న గ్రామస్తులు



**ఇల్లందు, జనవరి 26, ప్రభాతవార్త:** తాను పుట్టిన ఊరికి ఏదో కొంత మంచి చేయాలనే సంకల్పం.. ఆ ఊరి రుణం తీర్చుకోవాలని ఆకాంక్ష కొందరిలోనే ఉంటుంది..ఎవరి ఏమైపోతే నాకేంటి.. నా ఊరుతో నాకేంటి అనుకునే ఈ రోజుల్లో తన ఊరి కోసం ఏదో ఒకటి చేయాలని తపన కొందరిలోనే ఉంటుంది.. ఆకొందరి వ్యక్తులలో ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన జరుపుల రాజ్ కుమార్ ముందు వరుసలో ఉంటాడు.. కొందరు వ్యాపార పరంగా... మరికొందరు ఉద్యోగపరంగా ఉన్నత స్థాయిలో ఆర్థికంగా ఉన్నప్పటికీ వారి వారి కుటుంబాల కోసమే ఆలోచించే ప్రస్తుత రోజుల్లో తన ఊరి కోసం ఎంతో కొంత చేయాలనే తపన జరుపుల రాజ్ కుమార్ లో ఉండడం ఎంతో గొప్పతనం...ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన జరుపుల రాజ్ కుమార్ గతంలో దేశ సరిహద్దుల్లో సిఆర్పిఎఫ్ జవాన్‌గా సేవలందించారు. అక్కడ తన ఉద్యోగానికి రాజీనామా చేసిన రాజ్ కుమార్ ప్రస్తుతం క్లాస్ వన్ కాంట్రాక్టర్ గా కొనసాగుతున్నాడు.దేశ సేవ నుంచి సామాజిక సేవ వరకు రాజ్ కుమార్ జవాన్ ఉద్యోగానికి రాజీనామా చేసినప్పటికీ, సేవా దృక్పథాన్ని మాత్రం వదలలేదు. ప్రస్తుతం ఆయన క్లాస్ వన్ కాంట్రాక్టర్‌గా రాణిస్తూ తనను నమ్ముకున్న సుమారు 40 కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వ్యాపారంలో బిజీగా ఉన్నప్పటికీ, తన సొంత ఊరి అభివృద్ధిపై ఆయనకు ఉన్న మక్కువ ఏ మాత్రం తగ్గలేదనే చెప్పొచ్చు. తన గ్రామానికి చెందిన విద్యార్థుల కోరిక మేరకు పోలంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్ కావాలని కోరగా రాజ్ కుమార్ తక్షణమే స్పందించారు. విద్యార్థుల చదువుకు, సాంస్కృతిక కార్యక్రమాలకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో తన స్వంత ఖర్చులతో మైక్ సెట్‌ను పాఠశాల కమిటీకి అందజేశారు. "చదువుకునే రోజుల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఆయన పేర్కొన్నారు. నా వంతు సహాయంగా ఊరి స్కూలుకు ఈ చిన్న కానుకను అందజేస్తున్నానని, మారేంతో చేస్తానని స్పష్టం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో గ్రామాభివృద్ధికి మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని, భవిష్యత్ లో ఇలానే చేస్తూ ఉంటానని అంటున్నాడు. తనకు వ్యాపార పరంగా వచ్చే దానిలో కొంత బాగాన్ని ఊరి కోసం ఖర్చు చేస్తాననీ జరుపుల రాజ్ కుమార్ స్పష్టం చేస్తున్నారు. తన ఊరి పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండి తన కన్న ఎక్కువ స్థాయిలో ఊరికి సేవ చేయడంతో పాటు సహకారాన్ని అందించాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హేమలత, మాజీ సర్పంచ్ లు ధారావత్. భద్రు, గూగులోతు. సక్రు భానోత్. చందర్, రాజేందర్, మంగీలాల్, వినాయక్, ఉప సర్పంచ్. గూగులోతు. సర్వన్ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గుండాల, జనవరి 26 ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామ పంచాయతీ పరిధిలో గల గ్రామాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఖాసీం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజు, పోలీస్ స్టేషన్లో ఎస్సై సైదా రాహుఫ్, గుండాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సీతారాములు, ప్రగతి విద్యాలయంలో కరస్పాండెంట్ తాటిపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు మనీష్ రెడ్డి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. వివిధ గ్రామపంచాయతీ



కార్యాలయాల్లో సర్పంచులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, వివిధ కళాశాలల్లో, పాఠశాలల్లో ఆయా కళాశాల ప్రిన్సిపాల్ లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా పార్టీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

**టేకులపల్లి జనవరి 26 ప్రభాతవార్త :** టేకులపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామపంచాయతీ సర్పంచ్ బోడా బాలునాయక్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ అక్కినేని సురేందర్రావు దల్ సింగ్ నాయక్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వరప్రసాద్ గుడిపూడి సత్యనారాయణ ఉద్యమకారుడు తేజావత్ రవి



నాయక్ లాలూ నాయక్ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తండా జి గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టేకులపల్లి జనవరి 26 ప్రభాతవార్త :** టేకులపల్లి మండలం కొత్త తండా జి గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సర్పంచ్ మాలోతు తారాచంద్ పాల్గొని జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జెండా ఆవిష్కరించిన స్కూల్ కరెస్పాండెంట్ పునియా నాయక్

**టేకులపల్లి జనవరి 26 ప్రభాత వార్త :** టేకులపల్లి మండలం గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ లో 77వ గణతంత్ర దినోత్సవం జెండా ఆవిష్కరణ స్కూల్ కరస్పాండెంట్ బోడ పునియా నాయక్ ఆవిష్కరించి మాట్లాడుతూ... ఎందరో త్యాగదనుల త్యాగాలకు ప్రతీక భారతదేశానికి స్వాతంత్రం స్వతంత్రం వచ్చిన పూర్తి స్థాయిలో రానీ పరిస్థితి జనవరి 26 గణతంత్ర దినోత్సవం తో భారతదేశానికి పూర్తిస్థాయి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ బొడ్డుపల్లి బ్రహ్మాచారి ఉపాధ్యాయులు భవాని, సునీత, లలిత, సరస్వతి, కావ్య, కీర్తి, సుమిత్ర, సుధాకర్, శ్రీకృష్ణ, పాల్గొన్నారు.







## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఉత్తమ ఉపాధ్యాయునిగా నామా నాయక్

**ఇల్లందు, జనవరి 26, ప్రభాతవార్త:**



మండలంలోని చెన్నంగులగడ్డ ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు (పిజి హెచ్ యం) గా పనిచేస్తున్న బానోత్ నామానాయక్ కు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం కొత్తగూడెంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. వరుసగా 15వ సారి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం జరిగిందని నామా నాయక్ తెలిపారు. బానోత్ నామా నాయక్ కు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రశంసా పత్రం రావడం పట్ల చిన్నంగుల గడ్డ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులతో పాటు మండలంలోని ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# మేడారానికి బయలుదేరిన పగిడిద్ద మహారాజు బర్లగుట్ట నుండి పురాతన ఆలయానికి తరలింపు

- ప్రత్యేక పూజల అనంతరం పెళ్ళికొడుకుగా ముస్తాబు



**గుండాల, జనవరి 26 ప్రభావతవార్త :** మండలంలో యాపలగడ్డ గ్రామ సమీపంలో బర్లగుట్ట నుండి సమ్మక్క భర్త అయిన పగిడిద్ద మహారాజును అర్రెం వంశీయులు పెళ్ళికొడుకుగా ముస్తాబు చేసి మేడారానికి బయలు దేరారు. ముందుగా బర్లగుట్ట నుండి పగిడిద్ద మహారాజును ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పురాతన ఆలయానికి చేర్చారు పగడలకు, ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యాపల గడ్డ గ్రామ సమీపంలోని గద్దెలపై గిరిజన ఆచార సంప్రదాయాలకు అద్దం పెట్టేలా పూజారులు, వడ్డెలు పూజలు నిర్వహించి మేళ తాళాలతో పగడలను, ఆయుధాలను కాలినడకతో మేడారానికి సోమవారం బయలుదేరారు. ఈనెల 28న మేడారానికి చేరుకోగా సార్లమ్మ, గోవిందరాజు, పగిడిద్దమా రాజు జంపన్న వాగు వద్దకు చేరుకోగా రాష్ట్ర ప్రభుత్వం, వడ్డెలు, పూజారులు పోలీసుల భారీ బందోబస్తు నడుమ గద్దెలపై ప్రతిష్టిస్తారు. గుండాల మండలం బర్లగుట్ట నుండి మేడారానికి సుమారు 70 కిలో మీటర్ల మేర పూజారులు వడ్డెలు డప్పు వాయిద్యాలతో కాలినడకన మేడారం చేరుకోవడం ఆనవాయితీగా వస్తుంది. పగిడిద్ద మహారాజు మేడారానికి చేరుకున్న అనంతరం జాతర ప్రారంభమవుతుంది. తిరిగి సమ్మక్క సారలమ్మ వనప్రవేశం అనంతరం పగిడిద్ద మహారాజు అర్రెం వంశీయులు కాలినడకన తిరిగి మండలంలోని బర్లగుట్టకు పగిడిద్ద మహారాజును చేర్చుతారు. మార్చ్ మొదటి వారంలో పగిడిద్ద మహారాజు జాతర మండలంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ పాదయాత్రలో అర్రెం వంశీయులు అప్పయ్య, కాంతారావు, చిన్న కాంతారావు, ఇన్నయ్య, అబ్బయ్య, వడ్డెలు తదితరులు ఉన్నారు.



## సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ఘనంగా 108 హనుమాన్ చాలీసా పఠన కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్యే జారె

దమ్మపేట, జనవరి 26 ప్రభాతవార్త

దమ్మపేట మండల కేంద్రంలో సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా బృందం ఆధ్వర్యంలో 108 హనుమాన్ చాలీసా పఠన కార్యక్రమం సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ





కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ చాలీసా పఠనంలో పాల్గొని భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యమత్యాన్ని పెంపొందు తుందని అన్నారు. సంతాన వేణుగోపాలస్వామి, హనుమాన్ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, సర్పంచ్ పగడాల రమాదేవి, ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ చాలీసా బృంద సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసి అదనపు ఖర్చులు తగ్గించుకోవాలి

### !!ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త

ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసి అదనపు ఖర్చులు తగ్గించుకోవాలి అని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా రూ.50 లక్షల రూపాయల నిధులతో నిర్మించబోయే పబ్లిక్ టాయిలెట్లకు ఎమ్మెల్యే జారె శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల సౌకర్యార్థం ఈ పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అనంతరం స్థానిక రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై మంజూరైన వ్యవసాయ పనిముట్లను లబ్ధిదారులైన రైతులకు అందజేశారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించి ఖర్చు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సబ్సిడీ పథకాలను అమలు చేస్తోందనఅన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, వ్యవసాయ శాఖ ఏడిఏ పెంట్యాల రవికుమార్, ఏవో పర్సా శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ విలువలు కాపాడితేనే ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉంటుంది

### ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, జనవరి 26 ప్రభావార్త:

రాజ్యాంగ విలువలను కాపాడితేనే ప్రజాస్వామ్య విలువ పటిష్టంగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. అశ్వారావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయం వ్యవసాయ కళాశాల అలాగే వివిధ ప్రెస్ క్లబ్‌లలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా



జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉండాలంటే ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను పాటించాలన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, వీరభద్రం, తుమ్మ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాతకాలపు ఆహార పదార్థాల షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

దమ్మపేట, జనవరి 26 ప్రభాతవార్త

దమ్మపేటలో తిమ్మవరపు అన్నవరం దేవి దంపతులు ఏర్పాటు చేసిన రాగి జావ మొలకలు ఫ్రూట్స్ వంటి ఆరోగ్యకరమైన పాతకాలపు ఆహార పదార్థాల షాపును ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పూర్వీకులు అనుసరించిన సంప్రదాయ ఆహార విధానం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. జావ మొలకలు పండ్లు వంటి పోషకాహారం పిల్లలు మహిళలు వృద్ధులకు ఎంతో ఉపయోగ కరమని తెలిపారు. నేటి పరిస్థితుల్లో జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి సహజమైన ఆహారాన్ని అలవాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇలాంటి ఆహార పదార్థాల దుకాణం గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పడటం ద్వారా ప్రజల ఆరోగ్యంతో పాటు రైతులకు కూడా మేలు జరుగుతుందని స్థానిక రైతులు పండించిన ఉత్పత్తులకు మంచి మార్కెట్ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

దమ్మపేట రూరల్ జనవరి 26 ప్రభాతవార్త :

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా, ప్రభుత్వ కార్యాలయలలో ఘనంగా నిర్వహించారు. తాహసిల్దార్ కార్యాలయంలో రామ్ నరేష్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి సంజీవరెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతి శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. పశు వైద్యశాలలో వైద్యాధికారిణి తేజ రాణి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, సర్పంచ్ పగడాల రమాదేవి, రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీను, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. డిసిసి బ్యాంక్ ఆవరణలో మేనేజర్ జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీను, సర్పంచ్ రమాదేవి రాంబాబు, మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ధార మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, చిన్న శెట్టి యుగంధర్, చిట్టిబాబు, పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## సగర (ఉప్పర) కులస్తుల క్యాలెండర్ ఆవిష్కరణ

దమ్మపేట రూరల్ జనవరి 26 ప్రభాతవార్త :

గండగులపల్లి క్యాంపు కార్యాలయంలో దమ్మపేట సగర (ఉప్పర)



కులస్తుల క్యాలెండర్ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం ఆవిష్కరిం చారు. సమాజంలో ప్రతి కులం తన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ సాగటం ఎంతో అవసరమని, కుల సంఘాల ఐక్యతగా పనిచేస్తే సామాజిక, ఆర్థిక అభివృద్ధి వేగంగా జరుగుతుందని ఎమ్మెల్యే జారె అన్నారు. సగర (ఉప్పర) కుల సంఘ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని భవిష్యత్తులో అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కుల సంఘ అధ్యక్షుడు కుడిపాక మల్లేష్ సాగర్, కార్యదర్శి గండికోట వెంకటేశ్వరరావు, పందేటి వెంకయ్య, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వందేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి ఉత్తమ ఉద్యోగి అవార్డు

దమ్మపేట రూరల్, జనవరి 26 ప్రభాతవార్త :

దమ్మపేట తెలంగాణ గురుకుల సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ తొంగల మల్లికార్జునరావు మూడోసారి ఉత్తమ



ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ పీవో రాహుల్, ఆర్ సి ఓ ఖమ్మం రీజియన్ అరుణ కుమారి, అసిస్టెంట్ సెక్రటరీ బానోతు కృష్ణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న మల్లికార్జునరావు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తన సేవలను గుర్తించి అవార్డు అందించినందుకు గాను అభినందనలు తెలియజేశారు. మల్లికార్జున్ రావు అవార్డు అందుకోవడం పట్ల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది అభినందించారు.



## అభివృద్ధిలో విప్పలమడక పంచాయితీ ఆదర్శం

### నెల రోజుల్లోనే అనేక సేవా కార్యక్రమాలు

### మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు బేస్

### వైరా ఎస్ఐ పుష్పాల రామారావు

*వైరా రూరల్ జనవరి 26 ప్రభాతవార్త*

మండలంలోని విప్పలమడక గ్రామ పంచాయితీ అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లాకే ఆదర్శంగా నిలుస్తుందని వైరా ఎస్ఐ పుష్పాల రామారావు అన్నారు. విప్పలమడక గ్రామంలో మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని కొనియాడారు. మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్యాలయంలో సుమారు లక్ష రూపాయలతో ఏర్పాటు చేసిన కంప్యూటర్, సీసీ కెమెరాలు, ఇన్వర్టర్, వాటర్ ప్యూరిఫైయర్ లను సోమవారం ఎస్ఐ రామారావు ప్రారంభించారు. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ.75 వేలతో ఇప్పటికే గ్రామంలో 100 వాట్స్ ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా మన్నెం నాగేశ్వరరావు(పాలెం) జ్ఞాపకార్థం వారి కుమారులు పంచాయతీ కార్యాలయానికి 30 వేల రూపాయల కంప్యూటర్ ను, ఇమ్మడి పెద్ద వెంకయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 12 వేల రూపాయల విలువచేసే వాటర్ ప్యూరిఫైయర్ ను, వైరాకు చెందిన పురుగు మందుల వ్యాపారి కొప్పుల వెంకటఅప్పారావు 20వేల రూపాయలు సీసీ కెమెరాలను, వైరాకు చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు పణితి సైదులు 20 వేలు రూపాయల విలువచేసే ఇన్వర్టర్ ను అందజేశారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈ సౌకర్యాలను ఎస్సై రామారావు ప్రారంభించి ప్రసంగించారు. నెల రోజుల వ్యవధిలోనే రూ. 1.57 లక్షల రూపాయలతో ట్రస్ట్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా గ్రామపంచాయితీ కార్యాలయానికి సౌకర్యాలు కల్పించారని చెప్పారు. భవిష్యత్తులో మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆకాంక్షి ంచారు. విప్పలమడక గ్రామ పంచాయితీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణి, ఉప సర్పంచ్ బూర్గు లూర్ధమ్మ, మాజీ సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, గ్రామ కార్యదర్శి కాంపెల్లి ధనమ్మ, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్లు కొల్లికొండ వీరభద్రరావు, వీరపనేని చెన్నకేశవరావు, సొసైటీ మాజీ డైరెక్టర్ దేవభక్తిని అర్జున్ రావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు మేడా సూర్యనారాయణ, నాయకులు దేవభక్తిని సాంబశివరావు, గోసు కృష్ణయ్య, మోతుపల్లి రామారావు, లింగాల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు ముత్తమాల నాగజ్యోతి, పారుపల్లి నిఖిత, గరిడేపల్లి శ్రీనివాసరావు, కాశీమాల సామేలు తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ సందర్భంగా పిల్లలకు నోట్స్ బుక్స్ అందజేత

*వైరా రూరల్ జనవరి 26 ప్రభాతవార్త*

వైరా మండలం నారపనేనిపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగామాప్రాథమిక ,పాఠశాలను సందర్శించిన , సామాజిక సేవా కార్యకర్త షేక్ , లతీఫ్ , మాట్లాడుతూ , జులై నెల 2025 రోజున , ఈపాఠశాలను సందర్శించి విద్యార్థులకు నోటు బుక్స్ పెన్నులు అందజేసినారు జనవరి 26 2026 న విద్యార్థులందరికీ , షూస్ సాక్సులు ఇస్తానని మాట ఇచ్చినారు , మళ్లీ , ఈరోజు మా , ప్రాథమిక పాఠశాలను సందర్శించి , పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు , షూస్ మరియు సాక్సులు , విద్యార్థులకు అందిస్తున్నందుకు మాకు , ఎంతో సంతోషంగా ఉంది విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలు అవరోధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు , ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు , సోషల్ వర్కర్ లతీఫ్ , శాలువాతో ఘనంగా సన్మానించినారు , గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి , వైస్ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్ అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ మరియు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో



## రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం.

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

### క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

*వైరా టౌన్ జనవరి 26 (ప్రభాతవార్త)*

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. రాజ్యాంగం ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించిందని, గొప్ప విలువలను కాపాడుకుంటూ.భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దామని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తూ ఆదర్శ పాలనను సాగిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు. మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్. మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు,పమ్మి అశోక్.పొదిల హరినాథ్. ఎడ్లపల్లి వీరయ్య. పనితీ సైదులు, మాజీ కౌన్సిలర్ బత్తుల గీత, గుడిపూడి సురేష్,మాజి జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట ప్రసాద్.ఎస్సై పుష్పాల రామారావు. ఎస్సై పవన్ కుమార్.వీరంశెట్టి సీతారాములు. పనితి శ్రీను.సయ్యద్ అన్వర్ కొప్పు రావూరి శబరి, రేచర్ల నాగేశ్వరరావు. భూక్య బిక్య పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాహనాలపై ప్రెస్ అనే పదంపై అధికారులు చర్యలు చేపట్టాలి

### అర్హత ఉన్న జర్నలిస్టుల వాహనాలపై పోలిస్ ప్రెస్ స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి

### వైరా ఎస్సై కు జర్నలిస్టులు వినతి

*వైరా టౌన్ జనవరి 26 (ప్రభాతవార్త)*

వాహనాలపై ఎవరు పడితే వారు ప్రెస్ అనే స్టిక్కర్లు వేసుకొని నిజమైన జర్నలిజానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని. అలాంటి వారిపై చర్యలు తీసుకొని నిజమైన జర్నలిస్టుల వాహనాలకు పోలీస్ ప్రెస్ స్టిక్కర్లు మంజూరు చేయాలని వైరా ఎస్సై పుష్పాల రామారావుకు మంగళవారం వైరాలోని పలువురు జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు, ఐ ఎం పి ఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక ఆదేశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని వారు కోరారు, ఇటీవల కాలంలో వైరాలో విచ్చలవిడిగా వాహనాలపై ప్రెస్ అని రాసుకొని తిరుగుతున్నారని. అలాంటి వాహనాలపై చర్యలు తీసుకోవాలన్నారు, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల వాహనాలకు పోలీస్ ప్రెస్ స్టిక్కర్లు మంజూరు చేయాలని కోరారు ,ఇలా చేయడం వల్ల నకిలీ జర్నలిజానికి అడ్డుకట్ట వేయచ్చని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో రెండో ఎస్సై పవన్ ,జర్నలిస్టులు సూతకాని ప్రేమ్ కుమార్, గొల్లమండల విజయ్, పులి కృష్ణార్జునరావు, భుక్య శ్రీనివాసరావు, మెరుగు కృష్ణ, వెన్నపూస వీరా రెడ్డి, మామిళ్ళపల్లి విజయ్, సాయి కృష్ణ ,ధర్మపురి రవితేజ, సీతారాములు ,రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.






## తల్లాడలో ఘనంగా గణతంత్ర వేడుకలు

*తల్లాడ, జనవరి 26, ప్రభాతవార్త*





తల్లాడలో ఘనంగా గణతంత్ర వేడుకలు జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద టి. కరుణాకర్‌రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో ఏ. శ్రీధర్‌రాజు, గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, స్టేషన్ వద్ద ఎన్. వెంకట కృష్ణ, పశువైద్య కార్యాలయం వద్ద డాక్టర్ ఎండి. అనస్, రింగ్ రోడ్డు సెంటర్‌లో దగ్గుల రఘుపతిరెడ్డి, ఎన్ఎస్‌పి వద్ద శ్రీనివాసరావు, సొసైటీ వద్ద నాగబాబు, బాలభారతి వద్ద కోటగిరి ప్రవీణ్ జెండాలు, మల్లవరంలో కటికి కిరణ్, కలకొడిమలో తాతా సుమతీబాయి, పినపాకలో గుర్రం శ్రీనివాసరావు జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ లకు ఎన్నికలు జరిగి నెల రోజులు కావస్తుండటంతో తొలిసారి జరిగిన గణతంత్ర వేడుకల్లో వార్డు సభ్యులంతా కార్యక్రమంలో పాల్గొని భాగస్వామలయ్యారు. బాలభారతి విద్యార్థులు ప్రత్యేకంగా శకలాలతో పాటు విద్యార్థినీ విద్యార్థుల చేత జాతీయ నాయకుల రూపాలతో ఆకర్షించే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిఓ సురేష్, ఈవో ఎన్‌యుఎంవి. కృష్ణారావు, కర్నాటి లక్ష్మారెడ్డి, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రాయల రాము తదితరులు పాల్గొన్నారు.

## నల్లగట్ల రామారావుకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రం

*తల్లాడ, జనవరి 26, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా 108 అంబులెన్స్ సర్వీస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా



స్థాయిలో అత్యుత్తమ సేవలందించినందుకు గాను తల్లాడ 108 అంబులెన్స్ ఈఎంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నల్లగట్ల రామారావుకు ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఐఏఎస్ చేతుల మీదుగా 108 సర్వీస్ జిల్లా మేనేజర్ అవులూరి దుర్గా ప్రసాద్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీరుద్దీన్ సమక్షంలో ఉత్తమ సేవా ప్రశంసా పత్రం, అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా మండల, గ్రామ ప్రజలు అధికారులు హర్షం వ్యక్తం చేశారు.




## జేవిఆర్ పిఓని సన్మానించిన సింగరేణి సిఎండి...

**సత్తుపల్లి జనవరి 26 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణి ఏరియా లోని జేవిఆర్ ఓపెన్ కాస్ట్‌లో ప్రాజెక్ట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎన్వీఆర్ ప్రహ్లాదును 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సింగరేణిలో ఉత్తమ ఉద్యోగిగా ఉన్నతాధికారులు ఎంపిక చేశారు. ఈ మేరకు గణతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ డి కృష్ణ భాస్కర్ ఐఏఎస్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన



ప్రాజెక్టు అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాదు వారి దంపతులను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి వారికి ప్రశంసా పత్రాన్నిఅందించారు.

## విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు అందించిన సర్పంచ్.....

**సత్తుపల్లి జనవరి 26 ప్రభాతవార్త:**



గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మండల పరిధిలోని బేతుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) సోమవారం మువ్వన్నెల జెండా ఎగరవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ తాను చిన్ననాటి విద్యాభ్యాసం చేసిన పాఠశాలలో గ్రామ ప్రథమ పౌరునిగా సర్పంచ్ గా ఎన్నికైవచ్చి జెండా ఎగరవేయటం చాలా సంతోషంగా ఉందని పాఠశాలకు ఏ అవసరమైన తాను ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తానని



పాఠశాల ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలోని గ్రామ దేవత అయిన అంకమ్మ తల్లి చరిత్రను సేకరించి ప్రభుత్వ ఆదేశాల మేరకుఆన్లైన్లో ద్వారా వివరిస్తామని సర్పంచ్ అమ్ములు ప్రజలకు వివరించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, ప్యాడ్ లను సర్పంచ్ అమ్ములు చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెన్నకేశవులు, గ్రామ కార్యదర్శి జోగారావు, గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...

### - మువ్వన్నెల జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే దంపతులు..

**సత్తుపల్లి జనవరి 26 ప్రభాతవార్త :**



గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు, జాతీయ నాయకుల విగ్రహాల వద్ద, కార్యాలయం లలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో 100 అడుగుల జెండాను, బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్లు మువ్వన్నెల జెండాను సోమవారం ఎగరవేశారు . మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కే నరసింహం , విద్యుత్ శాఖ కార్యాలయంలో డిఈఈ రాములు, పోలీస్ స్టేషన్లో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ శ్రీనివాస్ రెడ్డి , రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో బ్రేక్ ఇన్స్పెక్టర్ జె శ్రీనివాస్ రావు, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సింగరేణి



ఏరియా జీఎం కార్యాలయంలో, జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, జే వి ఆర్ ఓసి లో ప్రాజెక్టు అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసిలో ప్రాజెక్టు అధికారి సునీల్ వర్మ, తదితర కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాలను ఎగరవేసి స్వతంత్ర వేడుకలు యొక్క విశిష్టతను వివరించారు.

**- పంచాయతీ కార్యాలయాల్లో...**

మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచులు పంచాయతీ కార్యాలయాలను సుందరంగా తీర్చిదిద్ది మువ్వన్నెల జండాలను ఎగరవేశారు. కిష్టారం సర్పంచ్ నరుకుల్ల.రాజేశ్వరి అప్పారావు, సర్పంచులు మందపాటి మోనిక రెడ్డి, కాకర్ల రేవతి, ధారావత్ సునీత, చిన్నశెట్టి మాధవరావు, దొడ్డ రాజేంద్రప్రసాద్(అమ్ములు) కూసం పూడి వీరబాబు, భీమిరెడ్డి అరుణ, తదితర గ్రామపంచాయతీలో అయ సర్పంచులు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు రమణ, సురేష్, రాజగోపాల్ తదితర గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి...

### - కోటి 85 లక్షలు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..

**సత్తుపల్లి జనవరి26 ప్రభాతవార్త:** సత్తుపల్లి మున్సిపాలిటీలోని 13వ అవార్డు జవహర్ నగర్, రెండవ వార్డ్, ఆరో వార్డు మాధురి ఫంక్షన్ హాల్ సమీపంలో సిసి రోడ్లకు, అభివృద్ధి పనులకు కోటి 85 లక్షల పనులకు సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూగత ప్రభుత్వ కాలంలో చేయలేనటువంటి అభివృద్ధి ఈ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలోమున్సిపాలిటీలో కోట్లాది రూపాయలు విలువైన అభివృద్ధి పనులు చేయటం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పలువార్డు లలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని, రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మున్సిపాలిటీలోని ప్రజలను ఎమ్మెల్యే కోరారు.



కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే వార్డు కౌన్సిలర్లను మెజార్టీ ఓట్లతో గెలిపించుకొని మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని ఈ సందర్భంగా ఓటర్లను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కోరారు. జవహర్ నగర్ లో ఏముల చుక్కమ్మ, దేవమని, మావెళ్ళ వెంకటలక్ష్మి ఇందిరమ్మ ఇళ్ళను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇల్లు లేని పేద కుటుంబాల వారు ఇళ్ల కోసం ఎదురుచూసినప్పటికీ నాటి ప్రభుత్వం ఒక్క ఇల్లు కట్టించలేదని నేడు నియోజకవర్గం లో మొదటి దశలోనే 4వేల ఇల్లు మంజూరు చేయించి పేదవాడి సొంత ఇంటి కల ఇందిరమ్మ పాలనలో నెరవేర్చమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొమ్మ పెళ్లి కాలనీలో ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిదయానందు బహుమతులనుఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు గాదే చెన్నారావు, తోట సుజలా రాణి, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## కలెక్టర్‌చే 108 సిబ్బందికి ప్రశంసా పత్రాలు...

**సత్తుపల్లి జనవరి 26 ప్రభాతవార్త:**





రాత్రి పగలు అనే భేదం లేకుండా ఎప్పుడు ఫోన్ రింగ్ వస్తే అప్పుడు సిద్ధంగా ఉండి ప్రమాదం జరిగిన ప్రదేశం వద్దకు వాలిపోయి క్షతగాత్రులను రక్షి ంచడంలో ఎంతో అమూల్యమైన సేవలు అందిస్తున్న 108 సిబ్బందిని 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ప్రశంసా పత్రాలుఅందించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో పనిచేస్తున్న ఈ దిగువ తెలిపిన 108 సిబ్బందిని గుర్తించి కలెక్టర్ వారికి ఉత్తమ సేవప్రశంసాపత్రంఅవార్డులను అందించారు. ఖమ్మం జిల్లా108 అంబులెన్స్ సర్వీస్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లాస్థాయిలో అత్యుత్తమ సేవలు అందించిన సత్తుపల్లి 108 ఈఎంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ కు, వేంసూర్ 108 అంబులెన్స్ వాహన చోదకుడు డ్రైవర్ షేక్. అన్వర్ కు, వేంసూర్ 108 అంబులెన్స్ వాహన చోదకుడు డ్రైవర్ కొంద్రు రవి తల్లాడ 108 అంబులెన్స్ ఈఎంటిఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నల్లగట్ల. రామారావు లకి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి 108 సర్వీస్ జిల్లా మేనేజర్ అవులూరి.దుర్గాప్రసాద్ , జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్. నజీరుద్దిన్ లకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రం, అవార్డులు అందజేశారు.

## విద్యతోపాటు సాంస్కృతి కార్యక్రమాలు అవసరం...

### - ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులతో డివిజన్ అధికారి వీరయ్య....

**సత్తుపల్లి జనవరి 26 ప్రభాతవార్త :**



ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో చేరి విద్యన అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు పట్ల శ్రద్ధ చూపించాలని సత్తుపల్లి సహాయ సంక్షేమ అధికారి ఎం వీరయ్య విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా సత్తుపల్లి డివిజన్ స్థాయిలో సత్తుపల్లి ప్రభుత్వ బాలుర వసతి గృహంలో విద్యార్థిని విద్యార్థులు చే సోమవారం ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సహాయ సంక్షేమ అధికారి ఎం వీరయ్య మాట్లాడుతూ విద్యుత్ తోపాటు విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు పట్ల దృష్టి కేంద్రీకరిస్తే శారీరక,మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయని ఆయన అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ఇవ్వనున్నట్లు వీరయ్య తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలుడివిజన్ కార్యాలయంలో సహాయ సంక్షేమ అధికారి ఎం వీరయ్య డివిజన్ పరిధిలోని అన్ని వసతి గృహాల్లో హెచ్ డబ్ల్యు ఓ లు గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మువ్వన్నెల జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి ఏం షోరూ, బి గంగారం, కల్లూరు, సత్తుపల్లి టౌను, ఆడచర్లపాడు, కుంచపర్తి, తల్లాడ ,ఎం జె పల్లి, కారేపల్లి, తిమ్మారావుపేట, వసతి గృహాల, కళాశాల పాఠశాల స్థాయి విద్యార్థిని విద్యార్థులు పెద్దసంఖ్యలోహాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు బి వెంకటేశ్వరరావు, ఎస్.కె దారుగాబి, సిహెచ్ కృష్ణ, సుశీల ,రామకృష్ణ, ఎం రమేష్, సిహెచ్ రామ నరేష్, తిమ్మిడి నాగరాజు, వై తిరుపతమ్మ, కే ఉపేంద్ర, జూనియర్ అసిస్టెంట్ ప్రీతి, నాలుగో తరగతి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నేలకొండపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:**

77వ జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలు, కార్యాలయాల వద్ద అత్యంత ఘనంగా వేడుకగా నిర్వహించారు. నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడివో యం. యర్రయ్య, ఎక్సైజ్ స్టేషన్ వద్ద సిఐ సుంకరి రమేష్, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి పి.శ్రీనివాస్ కుమార్, నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ నందు ఎస్సై పి.సంతోష్ , స్థానిక కోఆపరేటివ్ బ్యాంక్ వద్ద మేనేజర్ ఇందు, వాసవి భవన్ వద్ద అధ్యక్షుడు మాటూరి సుబ్రహ్మణ్యం జాతీయ జెండాలను ఎగురవేశారు.అలాగే, స్థానిక సబ్ ట్రెజరరీ కార్యాలయం, ఎన్ఎస్పి కార్యాలయం, ఎస్బిఐ, టిజిబి, యూనియన్ బ్యాంక్ వద్ద, వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల నందు జాతీయ జెండాలను ఎగరవేశారు. అంతేకాక, మండలం లోని వివిధ గ్రామ పంచాయతీల వద్ద ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, వివిధ సొసైటీల వద్ద ఆయా సొసైటీల సీఈవోలు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి నందు యూత్ ఆధ్వర్యంలో యువకులు జాతీయ జెండాలు చేతబట్టి భారత్ మాతాకీ జై అంటూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.









## మండలవ్యాప్తంగా ఘనంగా గణతంత్ర వేడుకలు..

**కూసుమంచి, జనవరి 26 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలవ్యాప్తంగా సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాలలో జాతీయజెండా రెపరెపలాడింది. మండలకేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో అధికారులు హాజరై వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తాటిపాముల జశ్వంత్ కుమార్ జాతీయజెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్ జాతీయజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, తహసీల్దార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ..భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినతరువాత సర్వసత్తాక, సార్వభౌమదేశంగా అవతరించడానికి రాజ్యాంగం పూర్తిగా అమలైన తరువాతనే సాధ్యమైందన్నారు. రాజ్యాంగం రచించిన తరువాత పూర్తిగా అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతిసంవత్సరం జనవరి 26న వేడుకలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు. జనవరి 26న జాతీయజెండా ఆవిష్కరించడానికి, ఆగస్టు 15 జాతీయజెండా ఎగురవేయడానికి గల తేడాను అధికారులు విడమర్చి తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామదీపికల మండల కమిటి అధ్యక్షురాలిగా పార్వతీబాయ్ ఎన్నిక

**నేలకొండపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి మండల గ్రామ దీపికల (వీవోఏ) సంఘం నూతన కమిటి అధ్యక్షురాలు గా ఆర్. పార్వతిబాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నేలకొండపల్లి నందు జరిగిన గ్రామ దీపికల సంఘం సమావేశంలో నూతన మండల కమిటిని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ అధ్యక్షురాలుగా రాజపుత్ర పార్వతీబాయ్, ఉపాధ్యక్షులుగా సుధారాణి, ప్రధాన కార్యదర్శిగా శ్రీలక్ష్మి ,



జాయింట్ సెక్రటరీ గా శేషమ్మ, కోశాధికారిగా ఉమామహేశ్వరీ, గౌరవ సలహాదారులుగా రాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉమాదేవి, గౌరవ అధ్యక్షులు గా నాగమణి, రూపారాణి, ఈసీ సభ్యులుగా వెంకటలక్ష్మి , రేణుక, శైలజ, విజయ, ఝాన్సీ. నాగమణి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన తొలి సమావేశంలో పలు తీర్మానాలను అమోదించారు.

## జాతీయ జెండా ఎగురవేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు

**వైరా టౌన్ జనవరి 26 (ప్రభాతవార్త)**


వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ పౌరులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, భారతదేశం పూర్తి స్థాయి స్వతంత్ర సార్వభౌమ గణతంత్ర దేశంగా అవతరించింది అని. ఈ స్వతంత్ర దేశంలో భారత రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజాస్వామ్యాన్ని పరిమళింపజేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు షేక్ మోలాలి, జాలాది తిరుపతిరావు ,రేచర్ల సత్యం, ఐవీ నాగేశ్వరరావు, కాసిమల్ల వెంకటేశ్వర్లు, పొట్లపల్లి గోపి మరియు ఏఎంసీ సెక్రటరీ మరియు సిబ్బంది, వీరంశెట్టి సీతారాములు మార్కెట్ కమిటీ సిబ్బంది తదితర పాల్గొన్నారు.






## 15 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**నేలకొండపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు సహకరిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. మండలంలో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులను సోమవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు మండల విద్యాశాఖా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మొత్తం 15 మంది వివిధ ప్రభుత్వ శాఖలలోనీ ఉద్యోగులను, ఉపాధ్యాయులను గుర్తించి వారికి శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో భాగస్వామ్యం అవుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం ప్రవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరించిన

### కే.యు. ఉపకులపతి ఆచార్య ప్రతాపరెడ్డి

**నేలకొండపల్లి జనవరి 26 ప్రభాతవార్త:**



మార్చి 6,7 తేదీలలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరుగునున్న జాతీయ సదస్సు బ్రోచర్‌ను సోమవారం 77వ ఘనతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ప్రతాపరెడ్డి ఆవిష్కరించారు. "ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆఫ్ లైట్: ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బిహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్"అనే అంశంపై ఈ జాతీయ సదస్సు ఇక్కడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందుజరుగనుంది. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సోషల్ సైన్స్ డీన్ ఆచార్య సురేష్ లాల్, కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ సుకుమారి, కాకతీయ యూనివర్సిటీ భౌతిక శాస్త్ర విభాగ ఆచార్యులు ప్రొఫెసర్ బి.వెంకటరామిరెడ్డి, డాక్టర్ పద్మజ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్, నేలకొండపల్లి డిగ్రీ కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్, సదస్సు సంచాలకులు డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, డాక్టర్ ఆర్. వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆదర్శం రాజ్ కుమార్

**సర్కార్ బడికి సహకారం**

**మైక్ సెట్ వితరణగా అందజేత**

**పలువురికి మార్గదర్శిగా జరుపుల రాజ్ కుమార్**

**అభినందనలు తెలుపుతున్న గ్రామస్తులు**




**ఇల్లందు, జనవరి 26, ప్రభాతవార్త:**

తాను పుట్టిన ఊరికి ఏదో కొంత మంచి చేయాలనే సంకల్పం.. ఆ ఊరి రుణం తీర్చుకోవాలని ఆకాంక్ష కొందరిలోనే ఉంటుంది..ఎవరి ఏమైపోతే నాకేంటి.. నా ఊరుతో నాకేంటి అనుకునే ఈ రోజుల్లో తన ఊరి కోసం ఏదో ఒకటి చేయాలని తపన కొందరిలోనే ఉంటుంది.. ఆకొందరి వ్యక్తులలో ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన జరుపుల రాజ్ కుమార్ ముందు వరుసలో ఉంటాడు.. కొందరు వ్యాపార పరంగా... మరికొందరు ఉద్యోగపరంగా ఉన్నత స్థాయిలో ఆర్థికంగా ఉన్నప్పటికీ వారి వారి కుటుంబాల కోసమే ఆలోచించే ప్రస్తుత రోజుల్లో తన ఊరి కోసం ఎంతో కొంత చేయాలనే తపన జరుపుల రాజ్ కుమార్ లో ఉండడం ఎంతో గొప్పతనం...

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన జరుపుల రాజ్ కుమార్ గతంలో దేశ సరిహద్దుల్లో సిఆర్‌పిఎఫ్ జవాన్‌గా సేవలందించారు. అక్కడ తన ఉద్యోగానికి రాజీనామా చేసిన రాజ్ కుమార్ ప్రస్తుతం క్లాస్ వన్ కాంట్రాక్టర్‌గా కొనసాగుతున్నాడు. దేశ సేవ నుంచి సామాజిక సేవ వరకు రాజ్ కుమార్ జవాన్ ఉద్యోగానికి రాజీనామా చేసినప్పటికీ, సేవా దృక్పథాన్ని మాత్రం వదలలేదు. ప్రస్తుతం ఆయన క్లాస్ వన్ కాంట్రాక్టర్‌గా రాణిస్తూ తనను నమ్ము కున్న సుమారు 40 కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వ్యాపారంలో బిజీగా ఉన్నప్పటికీ, తన సొంత ఊరి అభివృద్ధిపై ఆయనకు ఉన్న మక్కువ ఏ మాత్రం తగ్గలేదనే చెప్పొచ్చు. తన గ్రామానికి చెందిన విద్యార్థుల కోరిక మేరకు పోలంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్ కావాలని కోరగా రాజ్ కుమార్ తక్షణమే స్పందించారు. విద్యార్థుల చదువుకు, సాంస్కృతిక కార్యక్రమాలకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో తన స్వంత ఖర్చులతో మైక్ సెట్‌ను పాఠశాల కమిటీకి అందజేశారు. "చదువుకునే రోజుల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఆయన పేర్కొన్నారు. నా వంతు సహాయంగా ఊరి స్కూలుకు ఈ చిన్న కానుకను అందజేస్తున్నానని, మారేంతో చేస్తానని స్పష్టం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో గ్రామాభివృద్ధికి మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని, భవిష్యత్‌లో ఇలానే చేస్తూ ఉంటానని అంటున్నాడు. తనకు వ్యాపార పరంగా వచ్చే దానిలో కొంత బాగాన్ని ఊరి కోసం ఖర్చు చేస్తాననీ జరుపుల రాజ్ కుమార్ స్పష్టం చేస్తున్నారు. తన ఊరి పాఠశాలలో విద్యనభ్యసి ంచిన విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండి తన కన్న ఎక్కువ స్థాయిలో ఊరికి సేవ చేయడంతో పాటు సహకా రాన్ని అందించాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హేమలత, మాజీ సర్పం చ్‌లు ధారావత్. భద్రు, గూగులోతు. సక్రు భానోత్. చందర్, రాజేందర్, మంగీలాల్, వినాయక్, ఉప సర్పంచ్. గూగులోతు. సర్వన్ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు భారత రాజ్యాంగం మార్గదర్శకం

**టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**



**ఖమ్మం జనవరి 26, ప్రభాతవార్త :**

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఫలితంగా స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని, ఆనాటి త్యాగధనుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరాంకితులు కావాలని, వారు చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీజేఎఫ్ నిరంతరం పోరాడుతుందని, జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా టీజేఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. విలువలు కలిగిన జర్నలిజం భవిష్యత్ తరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు పొన్నెబోయిన పానకాలరావు, రేపాక యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వి. రెడ్డి, సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పులి శ్రీను, ప్రచార కార్యదర్శి నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, కమిటీ కార్యవర్గ సభ్యులు ఈసంపల్లి వెంకటేశ్వర్లు, బి. అప్పారావు, మోదుగు శ్రీధర్, గోవిందు, విశ్వసేన రవీందర్, రోషి రెడ్డి, మీడియా ఇన్చార్జ్ తిరుపతిరావు, జిల్లా నాయకులు సంతోష్ ,మోహన్,జోసఫ్, బోనగిరి యాదగిరి, వెంకట్ ,పెంటి వెంకటేశ్వర్లు, నాయుడు,శేఖర్, రామకృష్ణ, రాము, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రగతిలో సింగరేణి భూమిక కీలక

**మణుగూరు ఏరియా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏరియా జిఎం దుర్గం రామచందర్**

**ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 26:




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పివి కాలనీ భద్రాద్రి స్టేడియం నందు గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర పారి శ్రామీక ప్రగతిలో సింగరేణి సంస్థ భూమిక కీలకమైందని అన్నారు. రాష్ట్రానికి ఆదాయం సమకూర్చటంలో ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సంస్థ లక్ష      ్యమన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రత్యేకంగా కార్మికుల సంక్షేమానికి, సంస్థ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను కాక అధికోత్పత్తిని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తులో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టి కృషితో అధికమించాలన్నారు. ముఖ్యంగా యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకత విషయంలో మణుగూరు ఏరియాపై ఎంతో నమ్మకం ఉందని ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేసిన నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడం ద్వారా ఏరియా ప్రత్యేకతను చాటుకోవాలన్నారు. మణుగూరు ఓసి విస్తరణకు భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందన్నారు. మణుగూరు ఏరియా పీకే ఓ సి డిప్ సైడ్ బ్లాక్ కోసం సింగరేణి సంస్థ టెండర్లు వేయడం జరిగిందని ఈ రెండు బొగ్గు గనుల వలన మణుగూరు ఏరియాకు మరో 20 ఏళ్లు డోకా లేదన్నారు. 2025 26 ఏరియా వార్షిక లక్ష      ్యం ఉత్పత్తిని సమిష్టి కృషితో సాధిస్తామని ఆయన తెలిపారు. అనంతరం మణుగూరు ఏరియా అత్యుత్తమ అధికారులను, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకోగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాగోపాల్, వి. కృష్ణంరాజు, ఎస్ఓటు జిఎం బి. శ్రీనివాస చారి , ఏఎస్ఓ వెంకట రామారావు, ఏజిఎం (ఐఈడి) సిహెచ్. రాంబాబు , డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, డిజిఎం (సివిల్) శివ ప్రసాద్, సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ మధన్ నాయక్, ఏరియా సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్, డివై.ఎస్ఈ డివిఎస్ఎన్ ప్రవీణ్, ఇతర ఉన్నత అధికారులు, అధికారులు, సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్ , వి రామేశ్వర రావు, డి నరేశ్, సంక్షేమ అధికారులు చంద్రకిరణ్, వంశీ కృష్ణ , మోనిక,, పిఏ టు జిఎం ఆర్. రాంబాబు , అసిస్టెంట్ స్పోర్ట్స్ సుపర్వైజర్ జాన్ వెస్లీ, ఇతర ట్రేడ్ యూనియన్ నాయకులు, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవ సమితి సభ్యులు, సింగరేణియులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

### సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

*కారేపల్లి జనవరి 26 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలో ప్రధాన సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా పనిచేస్తున్నామని పంచాయతీ సిబ్బంది విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలంపల్లి గ్రామ సర్పంచ్ ధారావత్ హేమలత అన్నారు మండల పరిధిలోని పోలంపల్లి గ్రామపంచాయతీలో సోమవారం పంచాయతీ కార్యదర్శి రవికుమార్ పర్యవేక్షణలో గ్రామ సర్పంచ్ హేమలత అధ్యక్షతన పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. పంచాయతీ వార్డుల వారీగా ప్రధాన సమస్యలను సభ్యుల ద్వారా గుర్తించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో ప్రధానంగా నీరు డ్రైనేజీ ఇంకుడు గుంతలు వీధిలైట్ల సమస్యలను గమనించినట్టు తెలిపారు. పంచాయతీ సిబ్బంది ప్రధానంగా ప్రజల సమస్యలను గమనించి పనిచేయాలన్నారు. ప్రధాన వీధుల్లోపంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్తాచెదారాన్ని తొలగిస్తామన్నారు. వేసవికాలం వస్తున్న తరుణంలో ప్రజలకు నిరాటంకంగా నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నీటిని వృధా చేయకుండా గ్రామస్తులు పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. గ్రామంలో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సాయంకాలం మరో రెండు గంటలు నీటి సరఫరా ఉండేలా చూస్తామన్నారు. విధంగా సిసి రోడ్లు సైడ్ కాలువలు నూతనంగా పైపులైను ఏర్పాటు చేయాలని వార్డు సభ్యులు కోరినట్టు తెలిపారు . కార్యాచరణ ప్రణాళిక కనుగుణంగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ఉప సర్పంచ్. గుగులోత్, సర్వణ్.వార్డు సభ్యులు.లావుడి, రమేష్ఇసా వత్. కవిత.బానోత్, లావణ్యజబ్బ. శివరాం కె సంజీవ్ కుమార్, చిమల సుజాత, అలెం విజయలక్ష్మి ్మ మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ పాల్గొన్నారు.




## భాగ్యనగర్ తండాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..

### త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన సర్పంచ్ హీరాలాల్...

*కారేపల్లి జనవరి 26 ప్రభాతవార్త*

సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను గ్రామ ప్రథమ పౌరుడు గ్రామపంచాయతీ సర్పంచ్ భానోత్ హిరాలాల్ మూడు రంగుల జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే భాగ్యనగర్ తండా యుపిఎస్ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు శంకర్, జిపిఎస్ సామ్య తండా స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, అలాగే గ్రామంలో ఏర్పాటు చేసిన మూడు రంగుల జెండాను గ్రామ ఉపసర్పంచ్ గూగులోతు బిక్కులాల్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను గ్రామ సర్పంచ్ హిరాలాల్ ఎగురవేశారు. యుపిఎస్ స్కూల్లో నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు గ్రామ సర్పంచ్ చేతులు మీదుగా బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా భారత రాజ్యాంగం ఏర్పడిందని అలాగే రాజ్యాంగంను రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ముందు చూపు నేటికీ మనం రక్షి ంచబడుతూన్నటువంటి చట్టాలు మనకు కల్పించిన హక్కులను రచించినటువంటి ఆ మహానుభావుడికి ఈ దేశ ప్రజలు కృతజ్ఞులై ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పెంద్ర అనిల్ కుమార్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లావుడియా ఈర్యా నాయక్, మాజీ ఎంపీటీసీ భానోత్ రాంచందర్, భానోత్ రాందాస్, వాంకుడోత్ బాబా, హత్య, గుగులోత్ లాలు, భగవాన్ దాస్, బాబు, మంగ, రాము యువ నాయకులు, గుగులోత్ హర్ష నాయక్, రాజేష్, రాంబాబు, నునావత్ నాగేష్, లావుడియా నాగేష్, శ్యామ్, వంశీ, బన్సీలాల్, గాంధీ, రవి, రాందాస్, వినోద్, నరేష్, ప్రేమ్, సంతోష్, నాగేష్, మోతిలాల్, బాబురావు పంచాయతీ సిబ్బంది వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బందులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పోలంపల్లిలో మెగా రక్తదాన శిబిరం

### అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మిన్న

### యువత పాజిటివ్ కోణంలో ఆలోచించాలి

### పోలంపల్లి గ్రామ సర్పంచ్ ధారావత్ హేమల

*కారేపల్లి జనవరి 26 ప్రభాతవార్త*


సమాజ సేవలో భాగంగా యువత పాజిటివ్ కోణంలో ఆలోచించి ఇతరులకు రక్తదానం చేస్తే మరొకరి ప్రాణదాతగా మిగిలిపోతారని పోలంపల్లి గ్రామ సర్పంచ్ ధారావత్ హేమలత అన్నారు.ఆశ్రయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా మెగా రక్తదాన శిబిరం పోలంపల్లి సర్పంచ్ ధరావత్ హేమలత ఆధ్వర్యంలో యుపిఎస్ స్కూల్ నందు సోమవారం నిర్వహించారు. గ్రామ యువకులతో పాటు సర్పంచ్ హేమలత ఉప సర్పంచ్ గుగులోతు సర్వన్లో స్వయంగా రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పటల్లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంతోమంది తల సేమియా వ్యాధితో ఇబ్బందులు పడుతున్నారని రక్తం లభించక అనారోగ్యానికి గురవుతున్నారని వారికి రక్తదానం చేస్తే ప్రాణాలను కాపాడిన వారవుతామన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్ మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్, అలెం వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కళ్యాణ్, జరుపుల వీరభద్రం(ధోనీ), గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ నవీన్, వార్డ్ సభ్యులు లావుడియా రమేష్, అజ్మీరా సంపత్, బానోత్ సుభద్ర, దారావత్ దేవ్ సింగ్ (టీచర్ ),మదర్ థెరిస్సా సేవా సమితి అధ్యక్షుడు అలోత్ ఉపేందర్, గ్రామ పెద్దలు భూక్య బద్రు, వినాయక్ , ముని రామ్ , లక్ష ్మణ్, సూరపాక స్వామి, వర్ష మోహన్, ఈసం సునీత, అలం ప్రభాకర్, లకవాత్ రమేష్, గుగులోత్ వినోద్, బాదవత్ విజయ్, మూడ్ భావు సింగ్ , గుగులోత్ గుణ , బన్నీ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యంసర్పంచ్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

*కారేపల్లి. జనవరి 26 ప్రభాత వార్త*

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని యువత ప్రాధాన్యత ఇవ్వాలనివైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ పేర్కొన్నారు. సోమవారం



మండల పరిధిలోని తోడీతలగూడెం గ్రామ సర్పంచ్ బానోత్ ప్రియాంక కుమార్ ఆధ్వర్యంలో నాలుగు మండల స్థాయి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ వైరా ఎమ్మెల్యే పాల్గొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు ముందుగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రియాంక కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ఆటలు ఆడడం ద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మానసిక శారీరక దృఢంగా ఉంటారని అన్నారు. నాయకులు అజ్మీర వీరన్న, భూక్యా రాం కిషోర్,వాంకుడోత్ విజయ్, గుగులోతు హరు. రవి,రాహుల్, సుజాత, కళ్యాణ్, సుధాకర్,థామస్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న..భూక్యా రాములు.

*ఏన్కూరు,జనవరి 26, ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మె డికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ భూక్యా రాములు..77వ స్వా తంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శె ట్టి ఐ.ఏ.ఎస్.చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు.ఈ సంద ర్భంగా మండలంలో పలువురు డాక్టర్ భూక్యా రాములుకు అభినందనలు తె లియజేశారు.

## మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు దరఖాస్తుల స్వీకరణ

*వైరా టౌన్ జనవరి 26 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ నూతి సత్యనారాయణ గౌడ్ మరియు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సూచనల ప్రకారం, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున వైరా మున్సిపాలిటీ పరిధిలో వార్డు కౌన్సిలర్లుగా పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలియజేయడమైనది. 27 012026 ఈరోజు మధ్యాహ్నం 1:00 గంటల లోపువైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు. వార్డు వారీగా పోటీ చేయదలచిన ఆసక్తిగల నాయకులు తమ దరఖాస్తులను సమర్పించవచ్చని తెలియజేశారు.అభ్యర్థుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా, శాస్త్రీయ పద్ధతిలో జరుగుతుందని తెలిపారు.ఆసక్తి కలిగిన నాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏవైనా సందేహాలు లేదా సూచనలు ఉంటే ఈ క్రింద తెలిపిన నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంసాయి భాను7675074489/ 6303336335/ 9618024780

## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*కారేపల్లి: 26 ప్రభాతవార్త*

సింగరేణి మండల వ్యాప్తంగా సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రమేష్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు సర్కిల్ కార్యాలయం నందు సిఐ ను నావత్ సాగర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై బైరు గోపి విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ జయరాజు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సురేష్ ,మాదారం గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ అజ్మీర ఉమా మీరు నరేష్ మువ్వన్నెల జెండాలను ఎగురవేసి, జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్



బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు దేశానికి చేసిన సేవల గురించి వివరించారు . అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, మిగతా కార్యాలయాలలో అధికారులు , గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచులు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలలో విద్యార్థులకు వ్యాసరచన, వ్యక్తిత్వ వికాస ,కబడ్డీ తదితర పోటీలు నిర్వహించి ,విజేతలకు బహుమతులు అందజేశారు. పలు గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నా

# భారతదేశ ఐక్యతకు, ప్రగతికి మూలం రాజ్యాంగం

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో మేకల మల్లి బాబు యాదవ్

**కామేపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:**
భారతదేశం ఐక్యత, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, దేశ ప్రగతికి పునాది భారత రాజ్యాంగమని, రాజ్యాంగానికి అనుగుణంగా ప్రతి భారతీయ పౌరుడు నడుచుకోవాల్సిన అవసరం ఉందని మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు.కామేపల్లి మండలం కొమ్మినేపల్లి,పండి తాపురం గ్రామంలోని అంబేద్కర్ సెంటర్లో 77 వ,గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు.గ్రామ పంచా యతీ కార్యాలయంలో, పశు వైద్యశాలలో, పిఏసిఎస్ ఆఫీసు వద్ద, రైతు వేదిక, ఉన్నత పాఠశాల లో జరిగిన రిపబ్లిక్ దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్, పిఏసిఎస్ ధనియాకుల హనుమంత రావు మాట్లాడుతూ దేశంలోనే పౌరులం దరికీ, ఆర్థిక అసమానతలు సామాజిక పరిరక్షణ బాధ్యతతో సమాన హక్కులు కల్పించడమే రాజ్యాంగ లక్ష ్యం అని, కానీ స్వాతంత్రం వచ్చి దాదాపు 80 సంవత్స రాలు అవుతున్నప్పటికీ, దళితులు బడుగు కులాల పరిస్థితి మెరుగు పడక పోవడం మన దురదృష్టమని, అభివృద్ధి అంటే శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగ తి మాత్రమే కాదు రాజ్యాంగ పితామహు డు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన ట్లుగా ప్రతి వ్యక్తికి సామాజిక, ప్రాథమిక హక్కుల పరిరక్షణ హక్కు, ఆర్థిక సమాన త్వం కల్పించకుండా కొంతమంది రాజ్యాం గాన్ని పెడత్రోవ పట్టిస్తున్నారని, దీనివలన ఆర్థికంగా లేనివాడు, ఇంకా లేనివాడిగా మిగిలిపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.దేశ ప్రజలంతా రాజ్యాంగాన్ని రక్షి ంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పం చ్ మేకల మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి శంకర్, పిఏసిఎస్ కార్యదర్శి ముత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ లు కొమ్మి నేని శ్రీను, దారావత్ లాలు,ధనియాకుల మాధవరావు,జక్కంపూడి వెంకటేశ్వర్లు, రాంచంద్రు, మోదుగు రాము,బొగ్గారపు వెంకటేశ్వర్లు, షేక్ రబ్బానీ పాషా,శీలం పుల్లయ్య,బండి ఉపేందర్, పాటిబండ్ల ప్రసాద్, గుగులోత్ రవి, భూక్య నాగేంద్ర బాబు,బాధవత్ నాగరాజు, మద్దినేని రమే ష్ బాబు, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు,దేరంగుల తిరపయ్య, గుండ్ల ఏసోబు నీరుడు ఏడు కొండలు,రాయల నాగశంకర్,మంద రవి, మోదుగు ఆనం దరావు, గ్రామపంచాయతీ వార్డు మెంబ ర్లు, సిబ్బంది, పశువైద్య సిబ్బంది,అధికా రులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నెల్లికుదురు,జనవరి 26, ప్రభాతవార్త**
మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు,సర్పంచ్‌లు అయా కార్యాలయాలు, గ్రామపంచా



యతీల వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ.. .భారతదేశం తన రాజ్యాంగాన్ని స్వీకరించి అధికారికంగా గణతంత్ర రాజ్యంగా మారిన జనవరి 26న వలస పాలన నుండి విడిపోయి భారతదేశం అధికారికంగా గణతంత్ర రాజ్యాంగ అవతరించిందని ఉపన్యసించారు. 26న గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని జాతీయ జెండాను తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చంద నరేష్,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కుమార్,పోలీస్‌స్టేషన్లో ఏఎస్ఐ యాకన్న,ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ రాందాస్,మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేందం రావు,ప్రభుత్వ అస్పత్రిలో డా.రమ్య,వెలుగు కార్యాలయంలో వెలుగు ఏపిఎం నరేందర్,మండలంలోని సహకార సొసైటీల్లో సిఈఓలతోపాటు నెల్లికుదురు గ్రామపంచాయతీలో సర్పంచ్ పులి వెంకన్న,రామన్నగూడెంలో సర్పంచ్ బండి శ్రీనువాస్,బ్రాహ్మణకొత్తపల్లిలో సర్పంచ్ చిర్ర యాకాంతం,నైనాలలో





సర్పంచ్ యాసం సంద్య రమేష్‌లతోపాటు మండలంలోని అయా గ్రామాల్లో అయా గ్రామాల సర్పంచ్‌లు,కార్యాల యాల్లో కార్యాలయ అధిపతులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రామపంచాయతీల్లో అయా గ్రామపంచాయతీల పాలక వర్గాలు,సిబ్బంది,ప్రజలు,అయా కార్యాలయాల్లో అయా కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి ఎంపీఓగా వివిఎస్ శాస్త్రి

**కామేపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:**
కామేపల్లి మండల పంచాయతీ అధికారి గా వివిఎస్ శాస్త్రి నియమితులయ్యారు.బోనకల్లు లో పనిచేస్తున్న వ్యాకరణం వెంకట



సుబ్రహ్మణ్య శాస్త్రి ని కామేపల్లి ఎంపీఓగా జిల్లా కలెక్టర్ నియమించారు.దీంతో సోమవారం ఆయన స్థానిక మం డల ప్రజా పరిషత్ కార్యాలయంలోబాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి,ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందన్నారు.తమకృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.అందరి సహకారం, కృషి వలన లక్ష ్యం సిద్ధిస్తుంది అన్నారు.నూతన ఎంపీఓను ఎంపీడీవో జి.రవీందర్, మండల పరిషత్ సూపరిండెంట్ తన్నీరు నరేందర్, కార్యాలయం సిబ్బంది అభినందించారు.

## నేడు కామేపల్లి లో సర్పంచ్ లు, కార్యదర్శులతో సమావేశం

**కామేపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:**



నూతన సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులతో కామేపల్లి రైతు వేదికలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి.రవీందర్ సోమవారం తెలిపారు.మండల ప్రత్యేక అధికారి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.మండ ల పరిధిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,మండల స్థాయి అధికారు లు ఈ సమావేశంలో సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరా రు.

## కేసుపల్లి గ్రామంలో కరెంట్ షాక్ తో యువకుడు మృతి.

**ఏన్కూరు, జనవరి 26, ప్రభాత వార్త :**
విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇది.మండల పరిధిలోని కే సుపల్లి గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది.కేసుపల్లి గ్రామానికి చెం దిన కొలిశెట్టి సాంబ( 28 )అనే యువకుడు కరెంట్ షాక్ తో గురై మృతి చెం దాడు.స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఇలా ఉన్నాయి..తన వ్యవసా యం పొలం వద్ద పనిచేస్తున్న సమయంలో అక్కడే ఉన్న విద్యుత్తు వైరు సాంబకు తగలడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు వారు పేర్కొన్నా రు.ఈ సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ద ర్యాప్తు చేపట్టారు.ఈ సంఘటన ఎలా జరిగిందన్న విషయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందన్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# కామేపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వాడవాడల్లో త్రివర్ణ పతాకాలు ఆవిష్కరణ**

**ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణలు**

**అలరించిన దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు**

**విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన అధికారులు, ప్రజా ప్రతినిధులు**

*కామేపల్లి,జనవరి 26 ప్రభాతవార్త:*

కామేపల్లి లో 77వ,గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వ హించారు.వేడుకలను పురస్కరించుకొనిప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాల్లో, ప్రధాన సెంటర్లలో,జాతీయ నాయకుల విగ్రహాల వద్ద,వాడవాడల్లో త్రివర్ణ పతాకాలను ఆ విష్కరించారు.గణతంత్ర దినోత్సవ వేడుక ల విశిష్టతను వివరించారు.జాతీయ గీతా న్ని ఆలపించారు.స్వీట్స్ పంపిణీ చేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు,ఉపా ధ్యాయులు బహుమతులను ప్రధానం చేశారు.కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సేవ మూర్తు లు,జాతీయ నాయకుల వేషధారణలతో నిర్వహించిన ప్రదర్శన,దేశభక్తికి సంబం ధించిన ర్యాలీ,సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకు న్నాయి. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్,ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీడీవో జి.రవీందర్,పోలీస్ స్టేషన్లో ఎస్సై పి.శ్రీకాంత్, రైతు వేదికలో ఏవో బి. తారా దేవి,గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి, పీహెచ్సీలో డాక్టర్ ఎన్.చందన, పశు వైద్యశాలలో డాక్టర్ జి.నాగులు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్, కామే పల్లి హరిజనవాడ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ ఎం ఏ.శైల, ప్రాథమిక పాఠశాలల్లో హెచ్ ఎం లు లక్ష్మయ్య, రత్న కిరణ్, యశోద, ఇందిరా, దారావత్ మల్సూర్,బస్టాండ్ సెంటర్లో బిఆర్ ఎస్ నాయకులు కన్నమా ల రాంబాబు జాతీయ పతాకాలను ఆవి ష్కరించారు.కన్నుల పండుగగా జరిగిన ఈ వేడుకల్లో ఎంపీఓ శాస్త్రి, మండల పరిషత్ సూపరిండెంట్ తస్నీరు నరేందర్,ఆర్ఐ ఉదయ భాస్కర్,మాజీ సర్పంచు లు అజ్మీర హరినాయక్, అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్ నాయక్,ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి,వార్డు సభ్యులు ఏనూటి శ్రీను, ఏనూటి వసంత,జల్లి జ్యోతి రాములు,మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య,ప్రముఖ కాంట్రాక్టర్ రామల్ల రామ్మూర్తి, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి,ప్రముఖ సామాజికవేత్త చిలుము ల రమేష్,అజ్మీర కుమార్,కొర్ర రాములు, భూక్య సీతారాములు,అజ్మీర సుశీల బా య్, అజ్మీర మాన్సింగ్, దీవెల రంగయ్య, చిప్పలపల్లి పుల్లయ్య,గండమాల చందర్ రావు, కన్నమాల రాంబాబు,అజ్మీర శివ నాయక్, అజ్మీర కుమార్,చిప్పలపల్లి ర ఘుపతి,గునిగంటి వెంకట్,చిప్పలపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే**

*వైరా టౌన్ జనవరి 26 (ప్రభాతవార్త)*

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల ను ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ బొర్ర రాజశేఖర్, పిసిసి కార్యదర్శి మహిళలకు చీరల పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ గురులింగం అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను ధనవంతులు చేయాలని ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలను పంపిణీ. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం.ఇందిరమ్మ ఇళ్ల మహిళల కే ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో ఉన్న వివిధ మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని. ఆయన అన్నారు. వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నానని అందుకు మీ సహాయ సహకారాలు ఎన్నటికీ మర్చిపోలేనని ఆయన అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 100 పడకల ఆసుపత్రిని వైరాకు తీసుకొచ్చానని. విద్యార్థిని విద్యార్థులు చదువు కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో కూడా తీసుకొచ్చానని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో ప్రధాన సమస్యల సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి సుమారు 17 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామని ఆయన తెలిపారు. ఒక వైర మున్సిపాలిటీ పరిధిలోనే 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశానని త్వరలోనే ఇళ్ల నిర్మాణాలు పూర్తవుతాయని ఆయన తెలిపారు. మీ తోబుట్టువుగా నన్ను ఆదరించి నన్ను అక్కున చేర్చుకున్నారని గెలిపించిన మీ రుణాన్ని తీర్చుకోలేనని మీ నమ్మకాన్ని వమ్ము చేయనని ఎమ్మెల్యే రామదాసు నాయక్ తెలిపారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వైరా మున్సిపాలిటీ పరిధిలోని మాటూరుపేట బ్రాహ్మణపల్లి కాలనీలలో ప్రచార నిమిత్తం వెళ్లిన ఎమ్మెల్యే రాందాస్ నాయకులు స్థానిక మహిళలు తమకు ఇందిరమ్మ చీరలు కావాలని అడగడంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి హుటాహుటిన రెండు రోజుల వ్యవధిలోనే నిర్మల్ జిల్లా నుండి వైరా మున్సిపాలిటీ పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు అందించే విధంగా చర్యలు చేపట్టారని మున్సిపల్ కమిషనర్ గురులింగం తెలిపారు.. దీంతో చీరల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు..మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు,.మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్. మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి,. మండల యూత్ అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్. పమ్మి అశోక్ రాంపూడి రోశయ్య, ధర్నా రాజశేఖర్, మిట్టపల్లి నాగి, కొప్పు రావూరి శబరి, గుంటి భవాని. మాజీ కౌన్సిలర్ బత్తుల గీత,పాలేటి నరసింహారావు,.వీరంశెట్టి సీతారాములు. పెద్దప్రోలు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# పొన్నెకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకుఎన్ ఆర్ ఐ రూ.50 వేలు వితరణ

**మంచినీటి శుద్ధి యంత్రం ను ప్రారంభించిన పూర్వ విద్యార్థి కోదాటి వెంకటేశ్వర్లు, సర్పంచ్ భూమిక**

**అభినందించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు**

*కామేపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పొన్నెకల్లు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామా నికి చెందిన ఎన్ ఆర్ ఐ, పూర్వ విద్యార్థి కోదాటి వెంకటేశ్వర్లు రూ.50 వేలను విద్యా ర్థుల సౌకర్యార్థం మంచినీటి శుద్ధి యం త్రం కొరకు వితరణగా అందజేశారు.దీం తో సోమవారం గణతంత్ర దినోత్సవ వే డుకల అనంతరం సర్పంచ్ భూమిక, ఎన్నారై వెంకటేశ్వర్లు



మంచినీటి శుద్ధి యంత్రమును ప్రారంభించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అపరిశుభ్రమైన నీరు తాగుట వలన వ్యా ధుల



రావడం జరుగుతుంది అని,యం త్రం ద్వారా స్వచ్ఛమైన మంచినీళ్లు తీసుకొ ని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.గతంలో కూడా కంప్యూటర్ ప్రిం టర్,టెన్త్ క్లాస్ ఎగ్జా మ్లో స్కూల్ ఫస్ట్ వచ్చినవారికి 10,000 రూపాయలు అందజేశానని తెలిపారు. ఇంకా ఏమైనా స్కూలు సమస్యలుంటే ఆర్థిక సహాయం అందజేస్తానని కూడా ఎన్నారై పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పా ల్గొన్న గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు,వి ద్యార్థులు వారి ఔనత్యాన్ని కొనియాడి అభినందించారు.ఈ కార్యక్రమంలో మం డల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ మల్లెల వసంతరావు, హెచ్ఎం కోటేశ్వరమ్మ, నాయకులు నాగండ్ల వెంకటేశ్వ రరావు, వల్లభనేని అశోక్, కోదాటి శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు ఆలేటి రజిత, చల్ల లక్ష్మణ్, పల్లెపంగు కృష్ణవేణి, మల్లేష్, దండుగుల నాగయ్య, కిరణ్, వీరారెడ్డి, నాగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొ న్నారు.

# కామేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

*కామేపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు.అహ్మదీయా ముస్లిం జమాత్ యూత్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వ హించారు.10వ,తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు ఉచి తంగా పంపిణీ చేశారు.రాబోయే బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థు లకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అహ్మదీయా ముస్లిం జమాత్ జిల్లా ప్రెసిడెంట్ షేక్ హుస్సేన్ సాహెబ్, జిల్లా ఇన్చార్జ్ మోలా నా షబీర్ అహ్మద్ సాహెబ్, జిల్లా యూత్ ప్రెసిడెంట్ మహమ్మద్ హుస్సేన్ సాహెబ్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల, షేక్ నాగుల్మీరా సాహెబ్, షేక్ ముస్తఫా సాహెబ్, షేక్ బాబర్ సాహెబ్, సయ్యద్ జాన్, షేక్ అలి సాహెబ్, షేక్ మహబూబ్ సాహెబ్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయు లు ఇతర జమాత్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రిపబ్లిక్ డే మనకు రాజ్యాంగ విలువలు, సమానత్వం, సేవాభావాన్ని గుర్తు చేస్తుం దని అన్నారు."అందరికీ ప్రేమ – ఎవరికీ ద్వేషం లేదు" అనే అహ్మదీయా ముస్లిం జమాత్ సందేశాన్ని ఆచరణలో పెట్టేందు కే ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు.పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు,ఉపాధ్యాయులు విద్యార్థుల కు పంపిణీ చేసిన సామాగ్రి ఎంతో ఉప యోగకరమన్నారు.



# ఏన్కూరు మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

ఏన్కూరు,జనవరి 26, ప్రభాతవార్త :

ఏన్కూరు మండలంలోని అన్ని ప్రభుత్వ..కార్యాలయాలలో..ప్రభుత్వ..ప్రైవేట్ పాఠశాలల్లో అధికారులు..ఉపాధ్యాయులు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జాతీయ జెండా ఆవిష్కరణలో భాగంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శేషగిరిరావు..పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నారబోయిన సంధ్య..మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో భాగ్యశ్రీ.. వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో నరసింహారావు..మండలవ నరుల భవన కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి..ప్రభుత్వ ప్రా థమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి.భూక్యా రాములు..విద్యుత్ కార్యాల యంలో ఏఈ ముడితే ఉమాకాంత్..వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్..పశు వైద్యశాలలో డాక్టర్ గుమ్మడి సుబ్బారావు..ఆయుర్వేదిక్ కార్యాలయంలో డాక్టర్ శంకర్..ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఏపీవో చిత్తలూరి సూరయ్య..ఐకెపి కార్యాలయంలో ఏపీఎం శ్యామ్ కుమార్..సొసైటీ కార్యాలయంలో చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు..రైతు వేదిక భవనాలలో మండలవిస్తరణ అధికారులు బాలకృష్ణ..కమలాకర్..భవ్య శ్రీ..భాగ్యలహరి..నవ్య..అశోక్ లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎన్.వి.ఎన్.ఎ వాసవి దేవి..తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశాలలో ప్రిన్సిపాల్ వేము రాజు..కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ లావణ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి..జాతీయ గీతాన్ని ఆలపించారు.పాఠశాలలో విద్యార్థులచే జాతీయ నాయకుల వేషధారణ..దేశభక్తి గీతాలాపనలు..డాన్సులు..సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.వీరితోపాటు ప్రభుత్వ..ప్రైవేటు పాఠశాలలు..జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయులుఅంతా జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో..సర్పంచులు..ఉపసర్పంచులు..కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..దేశానికి 1947 ఆగస్టు15వ తేదీన బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్రం వచ్చినప్పటికీ మనకంటూ ఒక సొంత చట్టం..ఒక రాజ్యాంగం ఏర్పడిందని అన్నారు.1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని కాబట్టి ఏటా అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని తెలిపారు.స్వా తంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం..రాజ్యాంగ విలువల ను కాపాడటం..సుసంపన్నమైన మన వైవిధ్యములో ఐక్యతను సాధించాలనే మన గురుతర బాధ్యతను గుర్తుచేసే పవిత్ర దినం అని..ఇది భారత ఆత్మను ప్రతిబింబించే జాతీయ పండుగని అన్నారు.ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుండడం గర్వకారణం అని అన్నారు.దేశ గణతంత్రం అంటే..కేవలం హక్కులు మాత్రమే కాదు..బాధ్యతలు కూడా! దేశాభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయి అ ని అన్నారు.ఎందరో స్వాతంత్ర సమరయోధుల పుణ్య ఫలం మన భారత దేశం అని..ఆ స్వేచ్ఛ వాయువులను మన అందరికీ అందించిన ఆ అమరవీ రులందరికీ జోహార్ అంటూ వారు నినదించారు.ఈ కార్యక్రమంలో అన్ని శా ఖల అధికారులు,అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు,వివిధ పార్టీ ల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





# న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

వైర టౌన్ జనవరి 26 (ప్రభాతవార్త)

న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవటం జరిగింది. ఎన్ సి సి కవాతు తో ముఖ్య అతిదులైన కరస్పాండెంట్ డా. పి. భూమేష్ రావు, డైరెక్టర్స్ డా. కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్, కుర్రా సుమన్ ను సాదరంగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం జాతీయ నాయకుల చిత్ర పటాలకు పూల మాలలను అలంకరించి, ముఖ్య అతిధి డా. కాపా మురళీకృష్ణ, పతాకావిష్కరణ గావించి గణతంత్ర వేడులకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన జాతీయ నాయకుల వేషదారణ ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డా. పి. భూమేష్ రావు, డైరెక్టర్స్ డా. కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్, కుర్రా సుమన్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రూపొందించుకొని 76 సంవత్సరాలు పూర్తి అయిన గాని భారతదేశం ఇంకా అభివృద్ధి చెందుతూనే ఉందని, భారతదేశంలో ఎంతో మంది ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారు అని, ధనిక, పేద వర్గాల మధ్య మరింత వ్యత్యాసం పెరిగిపోతుంది. నేటి బాలలే రేపటి పౌరులుగా ఈ దేశాన్ని ముందుకు నడిపించే భాద్యత మీపైనే ఉందని, అందుకు అందరం ముందుకు వచ్చి దేశ సేవలో పాల్గొనాలని మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ వివిధ దేశాల రాజ్యంగాలను అధ్యాయనం ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని నిర్మించి స్వేఛ్చ, సమానత్వం, లౌకికతత్వం, ప్రజాస్వామ్య బద్దంగా దేశ ప్రజలందరూ మెలగాలని రాజ్యాంగాన్నిరచించారు. అందుకు విరుద్ధంగా మనం ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటున్నాము. ఉదాహరణకు అవినీతి, పేదరికం, నిరుద్యోగం మరియు డ్రగ్స్ వంటి వాటిని సమూలంగా నిర్మూలించడానికి మనందరం నడు0 బిగించాలని, భారతీయులమైన మనం కుల మతాలకు అతీతంగా నవభారత నిర్మాణానికి కలిసి నడవాలని అప్పుడే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీ మాథ్యూ, భువనప్రసాద్, ఎఓ నరసింహ రావు, ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తలిదండ్రులు పాల్గొన్నారు.






# అత్యుత్తమ సేవలకు గణతంత్ర పురస్కారం...

## కలెక్టర్ చేతులుమీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న ఏఈ ఉమామహేశ్వరరావు..

## పలువురు హర్షం..

కొణిజర్ల జనవరి 26 ప్రభాత వార్త:

ప్రజలకు మెరుగైన సేవలు అందించి, వారి జీవన ప్రగతికి బాటలు వేయాలనే ఆచరణ,సంకల్పం ఉండాలే గానీ అవరోదాలు అడ్డం కానేకావని తలంచి తాను చేస్తున్న ఉద్యోగ భాద్యతల్లో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడంతో వారి మన్ననలకు తోడు ఏకంగా జిల్లా కలెక్టర్ తోనే ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్న సేవాశీలి ఎవరో కాదు.. అతనే స్థానిక కొణిజర్ల మండల పరిషత్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్ (హోసింగ్) విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఐ ఉమా మహేశ్వరరావు ఎంపికవడంతో పలువురు హర్షాబినందలు తెలిపారు. తాను చేస్తున్న హోసింగ్ ఏఈ విధుల్లో భాగంగా గత 2025 సంవత్సరంలో ఇందిరమ్మ గృహాలకు సంబందించిన అనుమతులు,పనుల పురోగతి, బిల్లుల మంజూరు తదితర విషయాల్లో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.ప్రతీ ఏటా జనవరి 26న గాణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ ఉద్యోగ భాద్యతలు నిర్వర్తించిన వారిని ఎంపిక చేసి ఉత్తమ ప్రశంసా పత్రంతో సత్కరించడం జరుగుతుంది. దానిలో భాగంగానే సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిచే ఉత్తమ హౌసింగ్ ఏఈగా ఉమామహేశ్వరరావుకి ప్రశంసా పత్రం అందించి,సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ ఇంత గొప్ప గుర్తింపు రావడం సంతోషంగా ఉందని, నాతోటి సహకరులుగా అన్ని విషయాల్లో ప్రోత్సహించిన ఎంపీడీఓ, తహశీల్దార్, ఎంపీవో, సహోద్యోగులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిపారు. ప్రజలు, దేవుని ఆశీస్సులతో నేను చేస్తున్న ఉద్యోగం ద్వారా రెట్టింపు భాద్యతో ముందుకు సాగి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు.



# అందరికి ఆదర్శం రాజ్ కుమార్ సర్కార్ బడికి సహకారం

## మైక్ సెట్ వితరణగా అందజేత పలువురికి మార్గదర్శిగా జరుపుల అభినందనలు తెలుపుతున్న గ్రామస్తులు

కారేపల్లి జనవరి 26, ప్రభాతవార్త:

తాను పుట్టిన ఊరికి ఏదో కొంత మంచి చేయాలనే సంకల్పం.. ఆ ఊరి రుణం తీర్చుకోవాలని ఆకాంక్ష కొందరిలోనే ఉంటుంది..ఎవరి ఏమైపోతే నాకేంటి.. నా ఊరుతో నాకేంటి అనుకునే ఈ రోజుల్లో తన ఊరి కోసం ఏదో ఒకటి చేయాలని తపన కొందరిలోనే ఉంటుంది.. ఆకొందరి వ్యక్తులలో ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన జరుపుల రాజ్ కుమార్ ముందు వరుసలో ఉంటాడు.. కొందరు వ్యాపార పరంగా... మరికొందరు ఉద్యోగపరంగా ఉన్నత స్థాయిలో ఆర్థికంగా ఉన్నప్పటికీ వారి వారి కుటుంబాల కోసమే ఆలోచించే ప్రస్తుత రోజుల్లో తన ఊరి కోసం ఎంతో కొంత చేయాలనే తపన జరుపుల రాజ్ కుమార్ లో ఉండడం ఎంతో గొప్పతనం...ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన జరుపుల రాజ్ కుమార్ గతంలో దేశ సరిహద్దుల్లో సిఆర్పిఎఫ్ జవాన్గా సేవలందించారు. అక్కడ తన ఉద్యోగానికి రాజీనామా చేసిన రాజ్ కుమార్ ప్రస్తుతం క్లాస్ వన్ కాంట్రాక్టర్ గా కొనసాగుతున్నాడు.దేశ సేవ నుంచి సామాజిక సేవ వరకు రాజ్ కుమార్ జవాన్ ఉద్యోగానికి రాజీనామా చేసినప్పటికీ, సేవా దృక్పథాన్ని మాత్రం వదలలేదు. ప్రస్తుతం ఆయన క్లాస్ వన్ కాంట్రాక్టర్గా రాణిస్తూ తనను నమ్ముకున్న సుమారు 40 కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వ్యాపారంలో బిజీగా ఉన్నప్పటికీ, తన సొంత ఊరి అభివృద్ధిపై ఆయనకు ఉన్న మక్కువ ఏ మాత్రం తగ్గలేదనే చెప్పొచ్చు. తన గ్రామానికి చెందిన విద్యార్థుల కోరిక మేరకు పొలంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్ కావాలని కోరగా రాజ్ కుమార్ తక్షణమే స్పందించారు. విద్యార్థుల చదువుకు, సాంస్కృతిక కార్యక్రమాలకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో తన స్వంత ఖర్చులతో మైక్ సెట్ను పాఠశాల కమిటీకి అందజేశారు. “చదువుకునే రోజుల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఆయన పేర్కొన్నారు. నా వంతు సహాయంగా ఊరి స్కూలుకు ఈ చిన్న కానుకను అందజేస్తున్నానని, మారేంతో చేస్తానని స్పష్టం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో గ్రామాభివృద్ధికి మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని, భవిష్యత్ లో ఇలానే చేస్తూ ఉంటానని అంటున్నాడు. తనకు వ్యాపార పరంగా వచ్చే దానిలో కొంత బాగాన్ని ఊరి కోసం ఖర్చు చేస్తాననీ జరుపుల రాజ్ కుమార్ స్పష్టం చేస్తున్నారు. తన ఊరి పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండి తన కన్న ఎక్కువ స్థాయిలో ఊరికి సేవ చేయడంతో పాటు సహకారాన్ని అందించాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హేమలత, మాజీ సర్పంచ్ లు ధారావత్. భద్రు, గూగులోతు. సక్రు భానోత్. చందర్, రాజేందర్, మంగీలాల్, వినాయక్, ఉప సర్పంచ్. గూగులోతు. సర్వన్ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# మహాజాతరలో - మహాప్రాంగణంలో - వైద్య శిబిరం

**- మన ఆరోగ్యం మన చేతుల్లోనే**

**- సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గిరిసింహారావు**

**ఖమ్మం వైద్య విభాగం, జనవరి 26(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో 2026 సంవత్సరంలో ప్రారంభమైన మహా కుంభమేళా మేడారం జాతర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 4 వేల బస్సులతో..14 వేల మంది సిబ్బందిని వినియోగించి ప్రయాణికులను సురక్షి తంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు చర్యలు చేపట్టిందనీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గిరిసింహారావు తెలిపారు. తెలంగాణ మహా గిరిజన కుంభ మేళాలో భక్తుల రద్దీ అధికంగా ఉంటదని ప్రయాణికులు తగిన స్వీయ ఆరోగ్య జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. రోడ్డు రవాణా సంస్థ విభాగంలో విధి నిర్వహణలో ఉండే కార్మికులు, ఉద్యోగులు,అధికారుల వైద్య అవసరాలకు అనుగుణంగా మేడారం బేస్ క్యాంపు (25 ఎకరాల్లో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక ప్రయాణ ప్రాంగణం)లో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ జోనల్ హాస్పిటల్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎవి గిరిసింహారావు తెలిపారు.వైద్య సిబ్బందిని, వైద్యులను, మందులను తార్నాక కేంద్రీయ ఆసుపత్రి నుండి అత్యవసర సమయాలలో అంబులెన్స్ లు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.షుగర్ బిపి గుండె జబ్బు ఉన్నవారు వాడే మందులు వెంటతెచ్చుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల శుభ్రత పై



బాధ్యత వహిస్తూ గాస్ట్రో, ఎంటిరైటిస్ నివారణకు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని మాస్క్ లు ధరించాలని సూచించారు.1996 నుంచి పదహారు సార్లు మేడారం జాతరలో ఇటు ఉద్యోగులకు,అటు ప్రయాణికులకు వైద్య శిబిరం నిర్వహించే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని,నిర్వహణ బాధ్యతలు కల్పించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.25/1/26 నుండి 1/2/26 వరకు క్యాంపు జరుగుతుందని ప్రయానికీలు తగిన జాగ్రత్తలు తీసుకొని తమతన ఆరోగ్యాన్ని కాదుకొవాలని సూచించారు.

# విజయవంతంగా ముగిసిన పిడిఎస్‌యు మహాసభలు

**- మహాసభల్లో నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక**

**- రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిగా కంపాటి పృథ్వీ,ప్రధాన ఎస్.అనిల్**

**ఖమ్మం టౌన్, జనవరి 26(ప్రభాతవార్త):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పి డి ఎస్ యూ) రాష్ట్ర 23వ మహాసభలు ఖమ్మం నగరంలోని జార్జ్ రెడ్డి నగర్, భక్త రామదాసు కళాక్షేత్రంలో మూడు రోజుల పాటు (జనవరి 23, 24, 25) అత్యంత ఉత్సాహభరితంగా, విజయవంతంగా ముగిశాయి.ఈ మహాసభల్లో రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో విద్యార్థులు, యువకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలు, ప్రైవేటీకరణ–కమర్షియలైజేషన్ దాడులు, ఫీజుల భారం, నిరుద్యోగం వంటి సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. విద్య హక్కును కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని మహాసభ పిలుపునిచ్చింది. బహిరంగ సభ,విద్యా గోష్టి ,సాంస్క ృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యాన్ని రగిలించాయి అనితెలిపారు.అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించాలనే సంకల్పాన్ని మహాసభ ప్రకటించింది.ఈ మహాసభల్లో నూతన రాష్ట్ర నాయకత్వాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.భవిష్యత్ కార్యాచరణ,ప్రణాళికను ఆమోదించుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు కంపాటి పృథ్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు .నర్సింహ రావు వరంగల్‌హన్మకొండ ,ఎం.నరేందర్ నిజామాబాద్,ఎస్.రాకేష్ హైదరాబాద్,దీక్షిత హైదరాబాద్,మునిగెల శివ ప్రశాంత్ భద్రాద్రి కొత్తగూడెం రాష్ట్ర సహాయ కార్యదర్శులు: వంగూరి వెంకటేష్ ఖమ్మం,సురేష్ కామారెడ్డి,డాక్టర్ కర్కా గణేష్ నిజామాబాద్, బోయినపల్లి అజయ్ వరంగల్ హన్మకొండ,వీరభద్రం భద్రాద్రి కొత్తగూడెం.కోశాధికారి: అంగిడి కుమార్ కరీంనగర్,రాష్ట్ర కమిటీ సభ్యులు: హరీష్,నాగరాజు,చైతన్య హైదరాబాద్, సీతారాం,మారుతి,మహబూబ్



నగర్, వెంకటేష్,మహేష్ నారాయణపేట,దినేష్ వనపర్తి,హరీష్ గద్వాల,అఖిల్ నిజామాబాద్,స్పందన,శ్రవణ్ భద్రాద్రి కొత్తగూడెం, టి.లక్ష్మణ్, శశి కిరణ్ ఖమ్మం,బాలకృష్ణ,వినయ్,వి.కావ్య, పి.అనూష, వరంగల్ హన్మకొంఅనిల్,అషూర్,నిజామాబాద్,హర్ష వర్ధన్ నల్గొండ,చందర్ రావు సూర్యాపేట,సిద్దిపేట మధుసూదన్,వినోద్ ఆదిలాబాద్,బొట్ల గౌతమ్ మహబూబాబాద్,రాందాస్ కామారెడ్డి,నిర్మల్ కిరణ్,తుర్రం నవీన్ లతో పాటు 2 కో ఆప్షన్స్ నూతన కమిటీ ఎన్నుకున్నారు.ఈ మహాసభల్లో విద్య, ఉద్యోగాలు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం విద్యార్థి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని తీర్మానించారు.నూతన జాతీయ విద్యావిధానం 2020 రద్దు చేయాలి. యు జి సి నూతన ముసాయిదా వెనక్కి తీసుకోవాలి.విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి.కార్పొరేట్ విద్యాసంస్థల రద్దుకై ఉద్యమించాలి.స్కాలర్ షిప్స్,మెస్ ఛార్జీలు పెరిగిన ధరలకనుగుణంగా పెంచి సకాలంలో విడుదల చేయాలి.సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్ లను రద్దు చేయాలి.ఇంజనీరింగ్,వైద్య విద్యలో డొనేషన్ల రద్దుకై ఉద్యమించాలి.విద్యాలయలలో కులం,మతతత్వం,లింగ వివక్ష, మూఢాచారాలకు వ్యతిరేకంగా చైతన్యం పెంపొందించే పాఠ్యాంశాలకై కార్యక్రమాలు చేపట్టాలి.ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు చేయాలి. బీసీ సబ్లాన్ చట్టం చెయ్యాలి అని తీర్మానాలు చేయడం జరిగింది.రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడంలో సహకరించిన అన్ని వర్గాల ప్రజలు,విద్యార్థులు, ప్రజాసంఘాలు, మేధావులు, మీడియా మిత్రులకు పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీ కృతజ్ఞతలు తెలియజేస్తోంది.ఈ కార్యక్రమం లో పీడీ ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ రావు నరేందర్ శివ సహాయ కార్యదర్శులు వెంకటేష్, వీరబాద్రం రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, శశి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్నూరుకాపుట్రస్ట్ భవనంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖమ్మం అర్బన్, జనవరి 26(ప్రభాతవార్త):** ఖమ్మం జిల్లా ఖమ్మం పట్టణ పరిధిలోని మున్నూరు కాపు ట్రస్ట్ భవనంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మున్నూరు కాపు ట్రస్ట్ అధ్యక్షుడు మేకల బిక్షమయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ట్రస్ట్ కార్యదర్శి కనిశెట్టి నరసయ్య , రాష్ట్ర మున్నూరు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, రాష్ట్ర మున్నూరు కాపు ట్రస్టు ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ట్రస్ట్ సభ్యులు గట్టు మోహన్



రావు , మూలగండ్ల శ్రీహరి, మున్నూరు కాపు ట్రస్ట్ నాయకులు దేవి శెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రబోలు బ్రహ్మం, గొట్టం శ్రీనివాసరావు, గుండపనేని నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి యువతకు ఎంఆర్ఎఫ్ కంపెనీలో ఉపాధి కల్పన

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త :** భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చొరవతో దుమ్ముగూడెం మండలంలోని పలువురు ఆదివాసి నిరుద్యోగ యువతకు ఎంఆర్ఎఫ్ కంపెనీలో ఉపాధి అవకాశాలు కలిగాయి మండల పరిధిలోని కోయ నర్సాపురం దబ్బనూతుల కొత్తపల్లి తదితర గ్రామాలకు చెందిన 25 మంది నిరుద్యోగ యువతకు సంగారెడ్డిలోని ఎంఆర్ఎఫ్ కంపెనీలో ఉపాధి అవకాశాలను కల్పించారు ఈ మేరకు సోమవారం జిల్లా



కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసి నిరుద్యోగులను ఎంఆర్ఎఫ్ కంపెనీకి పంపించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శ్యామల సోమరాజు చిన్నారి కొరస అర్జున్ పలువురు ఆయా గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్..

**- గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు సమ్మిట్ బృందాలకు చూపించిన జిల్లా కలెక్టర్**

**- ఆదివాసి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం పర్యటన**

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్



వి పాటిల్ సోమవారం సాయంత్రం దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గ్రామాలైన గద్దమడుగు బొజ్జికుప్ప గ్రామాలను సందర్శించారు హైదరాబాదు నుండి వచ్చిన సి ఎస్ ఆర్ సమ్మిట్ బృందాలతో ఆయన ఈ పర్యటన చేశారు ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులు వారి సాంప్రదాయాలు వారి సంస్కృతి వారి వంటకాలు మట్టితో నిర్మించుకున్న వారి ఇళ్ల నిర్మాణాలను వారికి చూపించారు తొలుత వలస గొత్తి కోయ గ్రామమైన గద్దమడుగును సందర్శించారు అక్కడ గిరిజనుల జీవనశైలి ని అడిగి తెలుసుకున్నారు అనంతరం బొజ్జికుప్ప గ్రామాన్ని సందర్శించి అక్కడ గిరిజనులు నిర్మించుకున్న ఇళ్లను పరిశీలించారు ఇటీవల బొజ్జకుప్ప గ్రామాన్ని జిల్లా కలెక్టర్ పలుమార్లు సందర్శించి ఈ ప్రాంతాన్ని టూరిస్ట్ ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ఆయన కృషి చేశారు ఇక్కడ గిరిజనుల వంటకాలను టూరిస్టులకు రుచి చూపించాలనే ఉద్దేశంతో పలు రకాల వంటకాలను తయారు చేసేందుకు శిక్షణ కూడా ఇప్పించారు అలాగే గిరిజనులు నివసిస్తున్న పూర్వకాలపు ఇళ్లను మట్టితో కట్టిన గోడలను తనతో వచ్చిన సబ్మిట్ బృందాలకు చూపించారు ఇక్కడ గిరిజనులకు కల్పించే మౌలిక సదుపాయాల గురించి వారికి అవగాహన కల్పించారు నిరుపేద గిరిజనులకు కుటుంబాలకు దీర్ఘకాలిక ఆర్థిక వనరులు చేకూరేలా 15 కార్పొరేట్ సంస్థలు సహకారంతో సమ్మిట్ ఏర్పాటు చేయనున్నారు గిరిజనుల సాంప్రదాయాలు సంస్కృతి వెలకట్టలేనిదని వాటిని కాపాడుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ గిరిదావర్ కల్లూరి వెంకటేశ్వరరావు పలువురు మండల అధికారులు గిరిజనులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దుమ్ముగూడెం మండలంలో వివిధ శాఖల్లో పని చేస్తూ ఉత్తమ సేవలు అందించినందుకు గాను పలువురు ప్రభుత్వ ఉద్యోగస్తులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలని అందుకున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కలెక్టర్ సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈ ప్రశంస పత్రాలను అందుకున్నారు దుమ్ముగూడెం తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్ శ్రీనివాస్ చంద్రశేఖర్ దుమ్ముగూడెం పి హెచ్ సి లో పనిచేస్తున్న ఏఎన్ఎం కే నర్సమ్మ పోలీస్ శాఖ నుండి కానిస్టేబుల్ శంకర్ విద్యాశాఖ నుండి ఏ హెచ్ ఎస్ ఆర్లగూడెం స్కూల్ అసిస్టెంట్ కె లక్ష్మణరావు ఏజిహెచ్ఎస్ రామచంద్రుని పేట నుండి బి జమున కె రేగుబల్లి ఏజీహెచ్ఎస్ నుండి బి సరోజినీ గౌరవరం ఏజిహెచ్ఎస్ నుండి నాగేశ్వరరావు దుమ్ముగూడెం ఎంపీడీవో కార్యాలయం నుండి జూనియర్ అసిస్టెంట్ జి శ్రావణి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలని అందుకున్నారు వీరిని పలువురు తోటి ఉద్యోగులు ప్రజాప్రతినిధులు అభినందించారు.



# ప్రతిభావంతులైన విద్యార్ధులకు నగదు బహుమతులు అందజేత

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలో ఉన్న సూది రెడ్డి నాగిరెడ్డి ఆది లక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు సోమవారం నగదు బహుమతులను అందజేశారు తొలుత గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గురించి ఆయన విద్యార్థులకు తెలిపారు అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాలలో ఉత్తమ ప్రతిభను సాధించిన విద్యార్థులకు పాఠశాల భవన నిర్మాణ దాతలైన సూదిరెడ్డి వీరారెడ్డి నీలిమారెడ్డి దంపతులు అందించిన పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సూది రెడ్డి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా అందించారు అలాగే విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నరసాపురం గ్రామస్తుడు రావులపల్లి రవికుమార్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అందించిన పదివేల రూపాయల ఆర్థిక



సహాయంతో బహుమతులను విద్యార్థులకు రవికుమార్ చేతుల మీదుగా ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ కుంజా కనకరత్నం పలువురు గ్రామస్తులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ ఆఫీస్‌లో జెండా ఆవిష్కరణ

**టేకులపల్లి జనవరి 26 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండల ఫారెస్ట్ కార్యాలయంలో రేంజర్ ఎండి ముక్తార్ హుస్సేన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరించిన బీట్ ఆఫీసర్ సున్నం నాగేష్ మార్చి నెలలో పదవి విరమణ చేయనున్న తరుణంలో పై అధికారులు తనకు ఈ గౌరవం కల్పించడం ఎంతో గర్వకారణం ఫారెస్ట్ ఇబ్బంది అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ అధికారులు బి శ్రీను, ఎం హథిరాం, బి దేవ్ సింగ్, ఎఫ్ బి ఓ అధికారులు సున్నం నాగేష్, బి రామ్ సింగ్, బి శ్రీలత, బి పవన్ కుమార్, ఆపరేటర్స్ బలరాం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రభుత్వ కార్యాలయాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టేకులపల్లి జనవరి 26 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఎమ్మార్వో కార్యాలయంలో తహసిల్దార్ వీరభద్రం జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి పలువురు కానిస్టేబుల్ తహసిల్దార్ అధికారులు ఆర్ ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మల్లేశ్వరి జాతీయ జెండా ఆవిష్కరించి ఎగరవేశారు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు కోరం సురేందర్ మండల అధ్యక్షులు దేవా నాయక్ రెడ్యానాయక్ ఆత్మ కమిటీ మంగీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**- గ్రామపంచాయతీలలో జెండావిష్కరణ**

టేకులపల్లి మండలంలోని అన్ని పంచాయతీలలో నూతన సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



# విద్యార్థినికి చిరు బహుమానం

**టేకులపల్లి జనవరి 26 ప్రభాతవార్త :**

టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గత సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి స్కూల్ టాపర్గా నిలిచిన విద్యార్థిని హరిణి పవర్ ఏ స్కూల్లో పూర్వ విద్యార్థి భూక్యా రంజిత్ సివిల్ ఇంజనీర్ గా ప్రస్తుతం పని చేస్తున్న విద్యార్థి ఐదువేల రూపాయలు పారిదోషకం విద్యార్థిని తల్లి కు ఉపాధ్యాయుల సమక్షంలో అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు



మసూద్ అలీ మోహన్ రావు పద్మావతి పుష్పావతి శేఖర్ కోటేశ్వరరావు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాస్టర్ మైండ్స్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవం

**ప్రభాతవార్త, పాల్వంచ టౌన్,జనవరి 26:**

పాల్వంచ మండలం పాండురంగాపురంలోని మాస్టర్ మైండ్స్ పాఠశాల ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన పాఠశాల కరస్పాండెంట్ రాజు,కార్పొరేట్ విద్య సంస్థలు పెరిగిపోయే ఈ దినాల్లో పేద,మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం తమ లక్ష్యమని తెలిపారు.గత విద్యాసంవత్సరంలో పాఠశాల విద్యార్థులు 4 నవోదయ,30 గురుకుల సీట్లు సాధించిన విజయం



గురించి సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాఠశాలలో గురుకుల పాఠశాలల ప్రవేశపరీక్షలకు కోచింగ్ కూడా అందించడం జరుగుతున్నట్లు తెలిపి,విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గౌరవం తెచ్చేలా ఆశించారు.పల్లెప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో,202627 విద్యా సంవత్సరం నుండి ఖికార్పొరేట్ లీడ్ఖి సంస్థతో భాగస్వామ్యం చేసి డిజిటల్ తరగతులు ప్రారంభించనున్నట్లు రాజు తెలిపారు. ఈ విధానం ద్వారా నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా,విద్యార్థులు దేశభక్తి పాటలు, నృత్యాలతో కార్యక్రమాన్ని అలరారాచ్చారు.ఈ వేడుకలో పాఠశాల డైరెక్టర్లు కాంతయ్య, విజయప్రసాద్, ఉపాధ్యాయులు చైతన్య,రేచెల్,కవిత,అరుణ, సమీర, శిరీష, లక్ష్మి ..., శ్రావణి,రవళి, వంశీ,అజయ,గీత,ఇతరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో మువ్వన్నెల రెపరెపలు

**కొత్తగూడెం లీగల్, జనవరి 26 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ 77వ రిపబ్లిక్ డే సందర్భంగా జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్ సరిత, న్యాయమూర్తులు ఎం . రాజేందర్, కే కిరణ్, కే .కవిత, ఏ. సుచరిత, బి.రవికుమార్,వి. వినయ్ కుమార్, ఏ.పి.పి. పివిడి లక్ష్మి కొత్తగూడెం బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జి.గోపి కృష్ణ, ప్రధాన కార్యదర్శి బ్నాగ మాధవరావు, కె. రమేష్, సాదిక్ పాషా, ఏ. పార్వతి సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పాల్వంచ టౌన్,జనవరి 26(ప్రభాతవార్త):**



(హెచ్142) తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కేటీపీయస్ 5,6 7వ దశల ప్రాంతీయ కార్యాలయం ఆవరణలో భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.వి.రామారావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి,జాతీయ జెండాను ఎగురవేశారు.ఆ తర్వాత మాట్లాడుతూ,అనేక మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని,భారతదేశం పూర్తి స్వాతంత్రం పొంది 77 వసంతాలు పూర్తి చేసుకున్న ఈ శుభసందర్భంలో విద్యుత్ కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంలో యూనియన్ నాయకులు ఎస్.శ్రీనివాసాచారి, డి.సత్యరాజ్ స్టీవెన్,షేక్ సయ్యద్, తోలేం కోటేశ్వరరావు, వి.రాజు,బి. బాలు,వెంకట్,ఉపేందర్,లక్పతి, రాములు, కోటేశ్వరరావు మొదలైన అనేకమంది పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ( ఎహె 58(2005)చే కె.టి.పి.ఎస్.లో ఆచరణ**

**పాల్వంచ టౌన్,జనవరి 26(ప్రభాత వార్త):** 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టీ ఆర్ వి కే ఎస్) యొక్క కె.టి.పి.ఎస్.ప్రాంతీయ కార్యాలయం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, కె.టి.పి.ఎస్.7వ దశ రీజనల్ అధ్యక్షులు దంచనాల రాంబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా జెన్కో కార్యదర్శి ముత్యాల రాంబాబు, కె.టి.పి.ఎస్.కాంప్లెక్స్ నుండి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం యొక్క రాష్ట్ర నాయకులు, జెన్కో నాయకులు,రెండు రీజియన్ల నాయకులు,బ్రాంచ్ నాయకులు, ఆర్టిజన్ నాయకులు,బి.టి.పి.ఎస్. నాయకులు,వై.టి.పి.ఎస్. నాయకులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## 100 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థుల దేశభక్తి ర్యాలీ

ప్రభాతవార్త,పాల్వంచ టౌన్,జనవరి 26:






స్థానిక ఆదర్శ ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ విద్యార్థులు 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, విద్యార్థులు 100 మీటర్ల పొడవైన భారీ జాతీయ జెండాను ధారణ చేసి, పట్టణంలోని వివిధ వీధుల్లో దేశ నాయకుల చిత్రపటాలతో శోభాయమానంగా ర్యాలీ నిర్వహించారు. ఈ దృశ్యం పాల్వంచ వీధుల్లో ఆకర్షణీయంగా నిలిచింది. ర్యాలీ తర్వాత, పాఠశాల ప్రిన్సిపాల్ రెంటాల నాగభూషణం గణతంత్ర దినోత్సవం యొక్క చారిత్రక మహత్వం, దేశభక్తి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ నాగభూషణం, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దేశభక్తి భావన మరింత పెరుగుతుందని, వారి చైతన్యాన్ని పెంపొందించడంలో ఇవి సహాయపడతాయని అభిప్రాయపడ్డారు.

## విద్యుత్ ఎంప్లాయిస్ కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త,పాల్వంచ టౌన్,జనవరి 26:



పట్టణంలోని గట్టాయిగూడెంలో ఉన్న విద్యుత్ ఎంప్లాయిస్ కాలనీ వారు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. కాలనీ నివాసితులు నరసయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు గణతంత్ర దినోత్సవం యొక్క చారిత్రక ప్రాముఖ్యతను వివరించారు. జెండా వందనం తరువాత, సభానదులందరికీ మిఠాయిలు పంచి పెట్టబడ్డాయి. ఈ వేడుకలలో కాలనీ నివాసితులు జయప్రకాష్, నరసింహా చారి, కిరణ్, రంగారావు, గుర్రం వెంకటరత్నం, షాకీర్, సత్యనారాయణ, చంద్రావు, త్రినాద్, ఎడుకొండలు, ఈశ్వరావు, రాజలింగం నాగేశ్వరరావు, చెర్రీ, సాయి, మహిళా విభాగం నుండి మేకల రేణుక, శ్రీపాద రమ్య, ముత్యాల నాగమణి, సహా అనేక మంది పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మగుడిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త,పాల్వంచ టౌన్, జనవరి 26:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురంజగన్నాధపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, దుగ్గిరాల సుధాకర్, శనిగారపు శ్రీనివాసరావు తదితరులు, సిబ్బంది, భక్తుల సమూహం పాల్గొన్నారు.

### - కార్యనిర్వహణాధికారికి సన్మానం:

ఈ సందర్భంగా, ఎన్. రజనీకుమారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ కార్యనిర్వహణాధికారిణి



అవార్డును అందుకున్న సందర్భం గుర్తుచేయబడింది. ఈ విజయం తరువాత, దేవస్థానం వారు రజనీకుమారి ని అర్చకులు వేద ఆశీర్వచనాలతోను, సిబ్బంది పట్టుశాలువా, పూలమాలలు అర్పించి ఘనంగా సన్మానించి వారి విజయానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## త్రివర్ణ పతాకానికి వందనం....

### - స్టార్ చిల్డ్రన్ హైస్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త,పాల్వంచ టౌన్, జనవరి 26:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్‌లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో సీనియర్ ఉపాధ్యాయురాలు ఎం. యూన్సీ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ జి. భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. క్రమశిక్షణ, కఠిన శ్రమ, సేవా భావం, బాధ్యతాయుతమైన ప్రవర్తనతో పాటు ఐక్యతను అలవరచుకుంటేనే దేశ భవిష్యత్తు సుస్థిరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి మిఠాయిలు పంచారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గేయాలు, ప్రదర్శించిన జానపద నృత్యాలు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది స్వరూప, రమాదేవి, మహేశ్వరి, ప్రశాంతి, గీత, మాధవి, అనూష, స్వాతి, లక్ష్మీ, సుల్తానాతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త,పాల్వంచ టౌన్,జనవరి 26:





పట్టణం లోని ఒడ్డుగూడెంలో నెలకొన్న శ్రీ చైతన్య పాఠశాల వారు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో, దేశభక్తి గేయాలు, నృత్య ప్రదర్శనలతో వేడుకలను అలరారాచారు. వారి ప్రదర్శనలు ఆస్థానంలోని అతిథులను, పెద్దలను ముగ్ధులను చేశాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి మిర్యాల ఈ సందర్భంగా మాట్లాడుతూ, జనవరి 26 తేదీ భారత చరిత్రలో ఒక మహత్వపూర్ణ దినమని గుర్తుచేశారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, దేశం ఒక సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన మహాఘడియను వివరించారు. ఆమె ఈ రోజు సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగం నిర్దేశించిన విలువలను గౌరవించడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. పాఠశాల ఏ.జి.పి. (అకాడమిక్ గవర్నెన్స్ పర్సన్) జయప్రకాష్ కూడా మాట్లాడి, గణతంత్ర దినోత్సవం యొక్క చారిత్రక ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసి, పాఠశాల సమస్త వర్గాలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జేబీపీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం

కొత్తగూడెం టౌన్, జనవరి 26 ప్రభాతవార్త: భారత రాజ్యాంగాన్ని కాపాడి పూర్తి స్థాయిలో అమలుపర్చడమే జేబీపీ లక్ష్యమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయం వద్ద, బస్టాండ్ సెంటర్, గాజుల రాజం బస్తీ, మధురబస్తీ తదితర ప్రాంతాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సకల జనులకు ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలతో పాటు అందరూ సమానమే అని18 సంవత్సరాలు నిండిన వయోజనులకు ఓటు హక్కు రాజ్యాంగం ద్వారా వచ్చిందని, భిన్న భాషలు, భిన్న ప్రాంతాలు, భిన్న సంస్కృతులు, భిన్న మతాలు ఉన్న భారతదేశాన్ని ఒక త్రాటి మీదికి తీసుకువచ్చిన ఘనత భారత రాజ్యాంగానిదని ప్రతీ ఇంట్లో



రాజ్యాంగం ఉండాలని, ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలన్నారు. జేబీపీ జిల్లా కార్యాలయం నుండి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు వరకు అంబేద్కర్ చిత్రపటంతో, రాజ్యాంగ పీఠికతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, నాగుల రవికుమార్, వినయ్, అల్లకొండ శరత్, రాజు, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్లో గణతంత్ర దినోత్సవం...

రుద్రంపూర్, జనవరి 26 ప్రభాతవార్త:




మండలంలోని దంబాద్ పంచాయతీలో ఉన్న సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్, రుద్రంపూర్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జెరోమియాస్, బ్రదర్ దయాబాన్ హాజరయ్యారు. స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేసారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.